ప్రజా వెలుగు
E-DIGITAL NEWS

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులపై గురువారం అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గండి పడే అవకాశం ఉన్న వాగులు, వంకలు, చెరువులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పంటలు రక్షించుకునే విధంగా రైతులకు తగు సూచనలు జారీ చేయాలన్నారు.

# కృష్ణా జిల్లా DMHOగా బాధ్యతలు స్వీకరించిన డా. యుగంధర్



కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(DMHO)గా డా. యుగంధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. DMHOగా బాధ్యతలు నిర్వర్తించిన డా. శర్మిష్ట గత నెల పదవీ విరమణ చేయగా ఆమె స్థానంలో యుగంధర్ నియమితులయ్యారు. ఎముకల శస్త్ర చికిత్స నిపుణుడైన యుగంధర్ గతంలో గుడివాడ, అవనిగడ్డలో పని చేశారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా కూడా పని చేశారు. నూతన DMHOను పలువురు ఉద్యోగులు కలిసి అభినందనలు తెలిపారు.

# ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి



గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో కొన్నిచోట్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఈసారి అలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ బాలాజీ ఆదేశించారు. ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద తగిన గోదాములు, తూకం యంత్రాలు, తడి ధాన్యం ఆరబెట్టే వసతులు, రైతులకు తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ భూముల్ని గుర్తించాలి



గుంటూరు :-ఆక్రమణలలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నంబర్లవారీగా ఆక్రమణలు గుర్తించి, వాటి జాబితా రూపొందించాలని, రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి క్షుణ్ణంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. కోర్టు కేసులున్న స్థలాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమర్పించిన అర్జీల పట్ల స్పష్టమైన విచారణ చేపట్టాలని, ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాల్సిన అంశాలను సైతం సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. మ్యుటేషన్‌లో ఎటువంటి ఫిర్యాదులూ ఉండరాదని, నిర్దేశిత విధానంలో నోటీసులు జారీ చేసి, పక్కాగా విచారణ చేయాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణ సమాచారం కూడా ముందస్తుగా ఇవ్వాలన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రానున్న ధాన్యం సేకరణలో పూర్తి సహకారం అందించాలని, ఎరువుల పంపిణీని పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఒ ఎన్.ఎస్.కె.ఖాజా వలి, ఆర్‌డిఒ శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, విజయలక్ష్మి, తహశీల్ధార్లు పాల్గొన్నారు.

# ఎగస్ట్రాలు వద్దు......

గుంటూరు నగర పాలక సంస్థ అత్యవసర సమావేశం గురువారం వాడీవేడిగా జరిగింది. సమావేశానికి మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షత వహించారు. బృందావన్ గార్డెన్స్‌లో నార్లతాతారావు ఆడిటోరియంను పిపిపి పద్ధతిలో అన్నమయ్య సేవా సమితి వారికి నిర్వహణ నిమిత్తం అప్పగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానంపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. 1999 నుంచి 2003 మధ్య కాలంలో చేపట్టిన ఆడిటోరియం పనులు అసంపూర్తిగా ఉన్నాయని, ఈ పనులను పూర్తి చేసి వచ్చిన ఆదాయంలో 60 శాతం నగరపాలక సంస్థకు, 40 శాతం అన్నమయ్య సేవాసమితికి వచ్చేలా అనుమతి మంజూరుకు ప్రతిపాదనలు సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ అంశాన్ని డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ తీర్మానానికి వ్యతిరేకంగా తాను డిసెంట్ ఇస్తున్నానని మేయర్, కమిషనర్, కౌన్సిల్ కార్యదర్శికి అభ్యంతర పత్రాలను అందచేశారు. ఈ పత్రాలకు తనకు వెంటనే ఎక్‌నాలెడ్జ్‌మెంట్ పత్రం కావాలని డిప్యూటీ మేయర్ కోరగా అందుకు కమిషనర్ పులి శ్రీనివాసులు నిరాకరించారు. మున్సిపల్ చట్టం ప్రకారం డిసెంట్ ఇచ్చే అధికారం సభ్యులకు లేదని చెప్పారు. ఏ అంశంపైనైనా అభ్యంతరం, వ్యతిరేకత వ్యక్తపరిచే అధికారం సభ్యులకు ఉంటుందని బాల వజ్రబాబు వాదించారు. నార్ల ఆడిటోరియంపై ప్రజా ప్రతినిధుల నుంచి ప్రతిపాదనలు లేకుండానే కమిషనర్ మొత్తం కథ నడిస్తున్నారని వజ్రబాబు ఆరోపించారు. అంతేగాక కమిషనర్ ఏకకాలంలో మూడు పాత్రలు పోషిస్తున్నారని, మేయర్‌ను కూడా ఆయనే నిర్ధేశిస్తున్నారని వజ్రబాబు ధ్వజమెత్తారు. తాను ఇచ్చిన డిసెంట్‌ను తీసుకోవద్దని, ఎక్‌నాలడ్జ్‌మెంట్ ఇవ్వరాదని మీరు ఎలా ఆదేశిస్తారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కమిషనర్‌కు వజ్రబాబుకు మధ్య వాగ్వాదం



జరిగింది. ఒక దశలో కమిషనర్ ఆవేశంతో ఎగ్రస్టాలు మాట్లాడద్దు షటప్ యువర్ మౌత్ కంట్రోల్ యువర్ సెల్ఫ్ అని ఆవేశంగా అన్నారు. దీంతో సమావేశంలో ఒక్క సారిగా అలజడి చెలరేగింది. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం జోక్యం చేసుకుని సభా నిర్వహణ అదుపు తప్పుతుందని మేయర్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. వెంటనే వజ్రబాబు మైకును మేయర్ కట్ చేయించారు. తన మైకు కట్ చేసే అధికారం లేదని వజ్రబాబు అన్నారు. కార్పొరేషన్ విలువైన భవనాన్ని, స్థలాన్ని ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. పలువురు వైసిపి కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, రోషన్ కూడా కార్పొరేషన్‌కు చెరదిన స్థలాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే ఈ ఆడిటోరియం నిర్వహించాలని, పేదలకు శుభ కార్యాలు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. పేదలకు రూ.10 వేలకు ఆడిటోరియం ఇచ్చేలా చూడాలన్నారు. అయితే ఇందుకు టిడిపి సభ్యులు శ్రీరాం ప్రసాద్, బాలాజీ తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పేదలకు కావాలంటే మరోచోట నిర్మించాలన్నారు. ఈ అంశంపై ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నశీర్ అహ్మద్, గళ్లా మాధవి స్పందించలేదు.

**ప్రతి రూపాయికి లెక్కలు చెప్పాలి : ఎమ్మెల్యే మాధవి**

మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో అధికారుల తీరును ఎమ్మెల్యే గళ్లా మాధవి తప్పుబట్టారు. నగర అభివృద్ధి పనులపై ఖర్చుల విషయంలో పారదర్శకత లేదని, ఎక్కడ ఎంత ఖర్చు జరుగుతుందో ఎవరికి తెలియడం లేదని అన్నారు. మొక్కల నాటడం కోసం రూ.55 లక్షలన్నారు.. ఇంకొక పనికి రూ.80 లక్షలన్నారు.. కానీ లెక్కలు స్పష్టంగా లేవు. డీసిల్టేషన్ పనుల బిల్లులు చెల్లించటం లేదు. కొన్ని పనులు పూర్తికాకపోయినా బిల్లులు క్లియర్ అవుతున్నాయి. తన నియోజకవర్గంలో రూ.100 కోట్ల పనులు జరిగితే ఇప్పటివరకు రూ.రెండు కోట్లకే బిల్లులు క్లియర్ అయ్యాయి అని అన్నారు. 300 మంది కాంట్రాక్టర్లు ఇప్పటికీ పోర్టల్‌లో నమోదు కాలేదని, కొందరికి ఆమోదం రాలేదని, ఇంకొందరికి బిల్లులు ప్రాథమిక దశలోనే నిలిచిపోయాయని అన్నారు. తదుపరి కౌన్సిల్ సమావేశానికి ముందే ఆదాయం, ఖర్చు, పనుల వివరాలను పూర్తి పారదర్శకతతో సభ ముందుంచాలని డిమాండ్ చేశారు.

**నిధులపై స్పష్టత లేదు :** ఎమ్మెల్యే రామాంజనేయులు నగరపాలక సంస్థలో అభివృద్ధికి నిధులపై స్పష్టత లేదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేవడితే రూ.20 కోట్లకే డబ్బులు వస్తున్నాయన్నారు. బిల్లులు సకాలంలో రావడం లేదన్నారు. ఒక్కో కాంట్రాక్టరుకు 25 నుంచి 40 పనుల వరకు వస్తున్నాయని, బిల్లులు రాక కొన్నిపనులు ఆపేస్తున్నారని, దీనిలో మార్పులు జరగాలని అన్నారు. ఒక్కరికే అన్ని పనులు కట్టబెట్టడం తగదన్నారు. గళ్లా మాధవి వ్యాఖ్యలను ఆయన సమర్థించారు. శివారు గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, గ్రామానికో రిజర్వాయర్ నిర్మించాలని, గోరంట్ల రిజర్వాయర్ ద్వారా పూర్తి స్థాయిలో నీరు ఇవ్వాలని కోరారు.

**మెప్మా దుకాణాల కేటాయింపు అస్పష్టత : నశీర్**

మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాల ద్వారా దుకాణాల ఏర్పాటుకు స్మార్టు స్ట్రీట్ వెండింగ్‌ల ఏర్పాటుపై స్పష్టత లేదని ఎమ్మెల్యే నశీర్ విమర్శించారు. ఆటోనగర్‌లో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న దుకాణదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారం చేయాలన్నారు. తాగునీరు, డ్రెయినేజి పై దృష్టి పెట్టాలి : మేయర్ రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. డ్రెయినేజి వ్యవస్థ సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక మీదట ఈ రెండు అంశాల్లోనే అభివృద్ధి పనులకు నిధులు వెచ్చించాలన్నారు. మెప్మా బజార్లు ఏర్పాటు వల్ల ఎవరికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

నల్లపాడు రిజర్వాయర్ నిర్మించాలి : ఎమ్మెల్సీ ఏసురత్నం తాగునీటి ఎద్దడి పరిష్కారం కావాలంటే నల్లపాడు చెరువులో భారీ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం చెప్పారు. ఇందుకు రూ.200 కోట్ల వరకు ఖర్చవుతాయని, ఈ నిధులు కేటాయించాలని కోరారు. కృష్ణానది నుంచి నేరుగా పైపు లైను ద్వారా నల్లపాడుకు నీరు తెచ్చి విలీన గ్రామాలకు, శివారు ప్రాంతాలకు నీరిచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ సజీల, కార్పొరేటర్లు శ్రీరాం ప్రసాద్, మానం పద్మశ్రీ, ఎన్.బాలజీ మాట్లాడారు.

# అభివృద్ధి కూటమి పాలనతోనే సాధ్యం

తాళ్లపూడి:-గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ పాలనతోనే సాధ్యమని ఎంఎల్ఏ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని తాడిపూడి గ్రామంలో రూ.15 లక్షల జడ్పి నిధులతో నిర్మించనున్న డ్రెయిన్ నిర్మాణం పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తెలుగు విశ్వ విద్యాలయం విసిగా మునిరత్నం నాయుడు

రాజమహేంద్రవరం :-శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా డి.మునిరత్నం నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసి నాయుడు మాట్లాడారు. తెలుగు భాష పరిరక్షణ, అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా తనకు ఎంతో ప్రేరణనిచ్చిన ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు పునరంకితమవ్వడం తమ అదృష్ట మన్నారు. ఈ విశ్వవిద్యాలయం ఎన్‌టిఆర్ మానస పుత్రిక అన్నారు. మొదటి ఉపకులపతి ఆచార్య దోణప్ప గారి శతజయంతి ఉత్సవాలు ఈ ఏడాది నిర్వహిస్తు న్నామన్నారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయం పరిధిలో 22 విభాగాలు ఉన్నాయన్నారు. అందులో భాషా పీఠం, చరిత్ర-సంస్కృతి పీఠం ముఖ్యమైన వన్నారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. రాజమహేంద్ర వరం కేంద్రంలో తెలుగు ఎంఎ, శ్రీశైలంలో సంస్కృ తి, చరిత్ర విభాగాల్లో ఎంఎ, పిహెచ్‌డి, కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో నృత్యానికి సంబంధించిన సర్టిఫికెట్, డిప్లమో కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది నియామకాలు పూర్తి చేసుకుని



2026 జనవరి నాటికి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నామన్నారు. ఎంఎల్ఏ గోరంట్ల మాట్లాడుతూ మాతృభాషలో విద్యా బోధన చేయాలనే దఢమైన సంకల్పమే ఎన్‌టిఆర్ ఆశయమన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఆక్రమణలో ఉన్న భూములకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. యూనివర్శిటీ అభివద్ధి కోసం తన పరిధిలో రూ.30 లక్షల నిధులు సమీకరిం చినట్లు తెలిపారు. ఈ

కార్యక్రమంలో శ్రీశైలం ప్రాంగణం పీఠాధిపతి డాక్టర్ ముసుగు శ్రీనివాస్ రావు, పారిస్ తెలుగుపై పరిశోధన చేసిన డేనియల్ నెజర్స్, ఒఎస్‌డి డాక్టర్ వి.నిరీక్షణబాబు,కవి డాక్టర్ బిక్కి కృష్ణ, ప్రముఖ కూచిపూడి గురువులు దుర్గాప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి



రాజమహేంద్రవరం:-గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించినట్లు కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 2027 జూలైలో నిర్వహించే పుష్కరాలకు అధికార యంత్రాంగం ఇప్పటినుంచే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చేపట్టవలసిన పనులు, అంచనా వ్యయంపై ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్ని విభాగాల హెచ్ఒడిలను ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు అనుగుణంగా ఘాట్ల విస్తరణ, రహదారుల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి, పార్కింగ్ సహా అన్ని వసతుల కల్పన కోసం నివేదికలను రూపొందించాలని అన్నారు. దీర్ఘకాలిక, మధ్య, స్వల్పకాలిక పనులను విడివిడిగా గుర్తించాలన్నారు. మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలతో మాట్లాడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, ఇన్‌ఛార్జ్ ఎస్ఇ రీటా, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, మేనేజర్ ఎండి అబ్దుల్‌మాలిక్, ఇఇ మదర్షా అలీ, మాధవి, ఇన్‌ఛార్జ్ సిఒసి రవితేజ, అకౌంటెంట్ నాగమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డిసిసిబిల ద్వారా రైతులకు ఆన్‌లైన్ సేవలు

వీరవాసరం:-సహకార సంఘాల ఆన్‌లైన్ కంప్యూటరీకరణతో డిసిసిబిల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. వీరవాసరం సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం ఘనంగా జరిగింది. వర్షాన్ని సైతం లెక్కజేయకుండా కూటమి నాయకులు, రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఛైర్మన్‌గా వీరవల్లి శ్రీనివాసరావు, పర్సన్లుగా బండారు మణికంఠ, దూనవపూడి శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం వీరాంజనేయులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూటమి నాయకుల సహకారంతో నష్టంలో ఉన్న డిసిసిబిని లాభాల్లోకి తీసుకెళ్తానన్నారు. కమర్షియల్ బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులను ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు. క్యూ ఆర్ కోడ్, యుపిఐల ద్వారా లావాదేవిలు జరిపే విధంగా అమల్లోకి తీసుకొస్తానన్నారు. మొండి బకాయిలపై ఒన్‌టైం సెటిల్‌మెంట్ అమలుపై ఆలోచన చేస్తానన్నారు. సంఘాల ఛైర్మన్లు బ్యాంకులను తన సొంత సంస్థలా



భావించిన మొండి బకాయిదారుల ఇంటికి వెళ్లి వసూలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో కోపరేటివ్ సహకార సంఘాల విధానం రాష్ట్రానికి ఒక దిక్సూచిగా నిలువనుందన్నారు. వీరవాసరం సహకార సంఘానికి అవసరమైన సహకారం అందిస్తానన్నారు. ఎంఎల్ఎ పులపర్తి రామంజనేయులు మాట్లాడుతూ గత సంఘం అధ్యక్షుడైన నూకల అప్పాజీ, బ్యాంకు సిబ్బంది అవినీతికి ఆస్కారం లేకుండా కృషి చేయడం వల్ల వీరవాసరం సహకార సంఘం లాభాల్లో నిలిచిందన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందజేయాలన్నారు.

పుంత రోడ్లను మార్కెట్ యార్డు ద్వారా గ్రాంట్లు మంజూరు చేయడానికి ప్రభుత్వానికి నివేదించామన్నారు. భీమవరం నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు వేయడానికి రూ.వంద కోట్లు ఇస్తానని ఆ శాఖా మంత్రి పవన్ కళ్యాన్ హామీ ఇచ్చారన్నారు. మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో టిడిపి కూటమి నాయకులు కేసులతో ఎవరు బాధించబడ్డారో, పార్టీ కోసం కష్టపడ్డారో అటువంటి వారికి పదవుల ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఛైర్మన్ వీరవల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సంఘానికి చెందిన గిడ్డంగి శిథిలావస్థకు చేరిందన్నారు. దాని స్థానంలో మరొకటి నిర్మించేందుకు నిధులు ఇవ్వాలని కోరారు. రూ.2 కోట్లతో రైతులకు కొత్త రుణాలు ఇస్తున్నామన్నారు. అనంతరం ఎంఎల్ఏ చేతుల మీదుగా రైతులకు వడ్డీ రాయితీని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి దుర్గాభవానీ చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత, ఎఎంసి ఛైర్మన్ కలిదిండి సుజాత, టిడిపి, జనసేన జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, కొటికలపూడి గోవిందరావు, టిడిపి, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు కొల్లేపర శ్రీనివాసరావు, పుప్పాల వెంకట నరసింహారావు, వేంద్ర దివాకర్, సంఘం కార్యదర్శి అడబాల ఎస్‌వి.రామలింగేశ్వరావు, రైతులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



తాడేపల్లిగూడెం:- సిఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి అండగా నిలుస్తుందని రాష్ట్ర విప్, ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో 51 మంది లబ్ధిదారులకు రూ.29,88,474 చెక్కులను ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు కార్యకర్తలు, నాయకుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మమని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అన్ని సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఏ నియోజకవర్గంలోనూ లేని విధంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సుకు బొలిశెట్టి శ్రీనివాస్ రిలీవ్ చేయించిన సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పటి వరకు 433 మందికి రూ.3 కోట్ల 40 లక్షలను అందించారని తెలిపారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజాసేవలో నిమగ్నమైన బొలిశెట్టి శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని సేవలు అందించేందుకై ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, ఉభయగోదావరి జిల్లాల జనసేన కోఆర్డినేటర్ కసిరెడ్డి మధులత, ఎఎంసి డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాస్, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, బైనపాలెపు ముఖేష్, తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'అమరావతిలో రూ.100 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయం'




దుబాయ్ లోని ప్రముఖ రియాల్టి సంస్థ శోభా గ్రూప్ ఫౌండర్ చైర్మన్ పీఎన్సీ మీనన్ తో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ మేరకు రాజధాని అమరావతిలో రూ.100 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయ నిర్మాణానికి శోభా గ్రూప్ విరాళం ప్రకటించింది. శోభా గ్రూప్ సంస్థ అమరావతిలో ప్రపంచ స్థాయి స్టేట్ లైబ్రరీ నిర్మించేందుకు ముందుకు రావటంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వరల్డ్ క్లాస్ లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు రూ.100 కోట్ల విరాళం ప్రకటించటంపై ప్రత్యేకంగా అభినందించారు.ఏపీ రాజధాని అమరావతిలో రూ.100 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయ నిర్మాణానికి శోభా గ్రూప్ విరాళం ప్రకటించింది. శోభా గ్రూప్ సంస్థ అమరావతిలో ప్రపంచ స్థాయి స్టేట్ లైబ్రరీ నిర్మించేందుకు ముందుకు రావటంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు దుబాయ్ పర్యటనలో భాగంగా దుబాయ్ లోని ప్రముఖ రియాల్టి సంస్థ శోభా గ్రూప్ ఫౌండర్ చైర్మన్ పీఎన్సీ మీనన్ తో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. పీ4లో విధానంలో జీరో పావర్టీకి ప్రభుత్వ పరంగా చేస్తున్న ప్రయత్నాలను సీఎం చంద్రబాబు వివరించారు.అమరావతి రాజధాని ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా నిర్మిస్తున్నట్టు సీఎం తెలిపారు. రాజధాని నిర్మాణంలో శోభా రియాల్టి సంస్థ కూడా భాగస్వామి కావాలని ఆహ్వానించారు. ఏపీకి వచ్చి రాజధాని నిర్మాణాన్ని పరిశీలించాలని ఈ మేరకు పీఎన్సీ మీనన్ ను సీఎం చంద్రబాబు కోరారు. శోభా రియాల్టీ లాంటి దిగ్గజ సంస్థలు పెట్టుబడులు

పెట్టేందుకు సరైన గమ్యస్థానం ఏపీ అంటూ సీఎం పేర్కొన్నారు. 3 ఏళ్లలో రాజధాని అమరావతిలో రహదారులు, నీటి సదుపాయం, నైపుణ్యం ఉన్న మానవ వనరులు లాంటి మౌలిక సదుపాయాలు సిద్ధం అవుతాయని వెల్లడించారు. విశాఖలో గూగుల్ డేటా ఏఐ హబ్, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు కానున్నాయని ఈమేరకు సీఎం చంద్రబాబు తెలిపారు. అలాగే ఏపీలోని తిరుపతి, విశాఖ, అమరావతి లాంటి నగరాలకు ప్రతిష్టాత్మక సంస్థలు వస్తున్నాయని సీఎం వివరించారు. ఈ క్రమంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి ప్రణాళికలను, కార్యక్రమాలను శోభా గ్రూప్ చైర్మన్ పీఎన్సీ మీనన్.. సీఎం చంద్రబాబుకు గుర్తు చేశారు. వచ్చే నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని మీనన్ కు సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు.

## పచ్చని పరిసరాలే ప్రజల ప్రగతికి పునాది - ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు



గుంటూరు :-మిర్చి తొడాలను జనావాసాల మధ్య తగలబెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు పచ్చని పరిసరాలే ప్రజల ప్రగతికి పునాదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు తెలిపారు. అదే విధంగా మిర్చి యార్డు సమీపంలో మిర్చి తొడాలను జనావాసాల మధ్య తగలబెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు కలెక్టర్ గారిని కోరారు. శనివారం గుంటూరులో జరిగిన “స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారు, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా గారు, మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు, కమిషనర్ పులి శ్రీనివాసులు గారు తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు మాట్లాడుతూ...రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛమైన పరిసరాలు, పచ్చని వాతావరణం, పరిశుభ్రమైన గాలి ం ప్రజల ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, “క్లీన్ ఎయిర్ - గ్రీన్ ఎయిర్” అనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, మొక్కల నాటడం వంటి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కలెక్టరేట్ నుండి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ర్యాలీ నిర్వహించి, ఆ ప్రాంతంలో మొక్కలు నాటామన్నారు. “మన పరిసరాల్లోని 40-50 సంవత్సరాల వయసు ఉన్న చెట్లను శాశ్వతంగా తొలగించకుండా, ఆ చెట్టును రీలోకేట్ చేసే విధానాన్ని అమలు చేయాలని కమిషనర్ గారిని కోరుతున్నాను. ఎందుకంటే ఒక చెట్టు పెరగడానికి దశాబ్దాల సమయం పడుతుంది. ఆ చెట్టు మనకు అందించే ఆక్సిజన్, నీడ, తేమలను మనం మళ్లీ తక్షణం పొందలేం. కాబట్టి పాత చెట్లను కాపాడటం మనందరి ధర్మం” అని వివరించారు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని పచ్చని నియోజకవర్గంగా మార్చే లక్ష్యంతో పలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా మిర్చి యార్డు సమీపంలో మిర్చి తొడలను రోడ్డుపై వేసి దహనం చేయడం వల్ల వాయు కాలుష్యం పెరుగుతోందని, దీని వల్ల చుట్టుపక్కల ప్రజలు గొంతులో మంట, శ్వాస ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాబట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు. “స్వచ్ఛ గుంటూరు - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్” కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి, పచ్చదనం -పరిశుభ్రతతో కూడిన గుంటూరు వైపు అందరం కలిసి ముందుకు సాగుదాం” అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి

ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF)నుండి అమృతలూరు మండలం , మోపర్రు గ్రామానికి చెందిన కొడాలి షణ్ముగనాథ్ గారు మరియు చుండూరు మండలం వలివేరు గ్రామానికి చెందిన తుర్ల షడ్రక్ కిరణ్ కుమార్ garu మరియు వేమూరు మండలం, చావలి గ్రామానికి చెందిన వెలివల ఉపేంద్ర గారు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ (LOC) చికిత్స కోసం బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు

నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా CMRF కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి LOC రూపం లో మోపర్రు గ్రామం

1 కొడాలి షణ్ముగనాధ్ గారికి 3,00,000 /-

వలివేరు గ్రామం

2. తుర్ల షఢ్రక్ కిరణ్ కుమార్ గారికి 2,50,000 /-

చావలిగ్రామం

3. వెలివల ఉపేంద్ర గారికి 70,000 /-

మొత్తం 6,20,000 /- మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని కుటుంబ సభ్యులకు LOC రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు గారు.







# ముఖ్యమంత్రి సహాయ నిధి

ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) నుండి భట్టిప్రోలు మండలానికి చెందిన 10 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం అయినహా బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా CMRF కార్యాలయానికిహా పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో **రాచూరు గ్రామం**

1. రావూరి రతీదేవి గారికి 1,44,410 /-

2. కొలకలూరి మనోహర్ గారికి 69,802 /-

3. నన్నిపాముల మౌనిక గారికి 31,377 /-

సూరేపల్లి గ్రామం

4. మోర్ల శివరామకృష్ణ గారికి 1,33,589 /-

కోనేటిపురం గ్రామం

5. ఉయ్యూరు సునీల్ కుమార్ గారికి 51,580 /-

గొరిగపూడి గ్రామం

6. అద్దంకి వెంకటేశ్వర్లు గారికి 40,000 /-

వరికూటివారిపాలెం గ్రామం

7. వరికూటి మంగమ్మ గారికి 25,000 /-

పెదలంక గ్రామం

8. నన్నిపాముల భవని గారికి 20,000 /

వెల్లటూరు గ్రామం

9. గుగ్గులోతు సాజీ బాయ్ గారికి 1,30,000 /-

ఐలవరం గ్రామం

10. ఆకురాతి రాజ్యలక్ష్మి గారికి 20,000 /-



మొత్తం 6,65,758 /-మంజూరు చేసి ఉన్నారు.హా మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకుహా వేమూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో చెక్కు రూపంలో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ

శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు గారు.

# జీఎస్టీ 2.0తో సూపర్ సేవింగ్స్




కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చిన తర్వాత మొత్తం 375 రకాల వస్తువులు, ఉత్పత్తుల ధరలు తగ్గనున్నాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. డైరీ ఉత్పత్తులు, కార్ల నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు ధరలు భారీగా తగ్గుతున్నాయని తెలిపారు. బుధవారం గుంటూరు నగరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ఆయా కంపెనీలు ధరల తగ్గింపు ప్రకటనలు చేశాయని తెలిపారు. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) సంస్కరణలు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 5, 18 శాతం పన్ను శ్లాబులను కొనసాగిస్తూ 12, 28 శ్లాబులను తొలగించిందని తెలిపారు. డైరీ ప్రొడక్ట్స్, కార్లు, ఔషధాలు, వంట సామగ్రి నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు చాలా కేటగిరీల వస్తువుల వరకు ధరలు తగ్గాయని తెలిపారు. ఏ వస్తువుల ధరలు తగ్గుతున్నాయి? ముఖ్యమైన వాటి జాబితా గురించి ప్రజలకు అవగాహన ఉండాలని సూచించారు. ఆహార పదార్థాల జాబితాలో పాలతో ఉన్న పానియాలు, ఘనీభవించిన పాలు, బిస్కెట్లు, కార్న్ ఫ్లేక్స్, సీరల్స్, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్ పల్ప్, ఫ్రూట్ జూస్, నెయ్యి, ఐస్ క్రీమ్, జామ్, ఫ్రూట్ జెలీస్, కెచప్, ఉప్పు, పనీర్, పాస్ట్రీ, మాంసం, ప్యాకేజ్డ్ కొబ్బరి నీళ్లు ఉన్నాయని వివరించారు. షేవ్ లోషన్, ఫేస్ క్రీమ్, ఫేస్ పౌడర్, హెయిర్ ఆయిల్, షాంపూ, షేవింగ్ క్రీమ్, టాల్కమ్ పౌండర్, టూత్ బ్రస్, టాయిలెట్ సబ్బులు వంటి వాటిపైనా జీఎస్టీ తగ్గిందని తెలిపారు.

# మాయాబజార్ అభివృద్ధికి కృషి



మాయాబజార్ ప్రాంతంలో ట్రాపిక్ సమస్యకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నియోజకవర్గంలో గురువారం డిప్యూటీ మేయర్ సజీల, సర్కిల్ ఇన్ స్పెక్టర్ అశోక్ తో కలిసి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాయాబజార్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాయాబజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా అడుగు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో వ్యాపారులు, కార్మికులు పని చేస్తున్నారని అన్నారు. అయితే ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నందున ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నగరంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్థానిక అక్రమణలు తొలగించాలని ఈ సందర్భంగా వ్యాపారులను నసీర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చీష్టి, సయ్యద్ అన్వర్, ఎస్ఎస్పీ జాదా, హిదాయతుల్లా, జునేత్, సుభాని, ఫహీముల్లా, ఖాసిం షరీఫ్, కలీం, గఫారి, రసూల్, ఖాజా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనసాగింపుతో ఎపి నెం.1 కావడం గ్యారంటీ



మోడీజీ 3సార్లు ప్రధాని కాబట్టే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

జిఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి

ఆంధ్రప్రదేశ్ కు అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం

డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తో ఎపిలో అభివృద్ధి పరుగులు

కర్నూలు సూపర్ జిఎస్ టి – సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్

కర్నూలు: ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిధిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం – అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ఫ్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జిఎస్టి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమో కి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమో కి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జిఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.కేంద్రం లో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కు ను కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు

సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులు గడువులోపు పరిష్కరించాలి



భీమవరం:-పిజిఆర్ఎస్ ఫిర్యాదులను గడువులోపు జిల్లా అధికారుల స్వీయ పర్యవేక్షణలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ నాగరాణి పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై వివిధ శాఖల జిల్లా అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఏప్రిల్ నుండి 10,884 పిజిఆర్ఎస్ వినతులను పరిష్కరించినట్లు తెలిపారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సక్రమంగా పరిష్కరించిందీ, లేనిదీ లోపాలను గుర్తించడానికి నియమించిన థ్రీ ఆడిట్ కమిటీ సభ్యులు 8,515 విజ్ఞాపనలకు సంబంధించి తనిఖీ నిర్వహించగా 6,429 కేసులు పరిష్కారం సక్రమంగా ఉందని తెలిపారు. 2,185 ఫిర్యాదులకు సంబంధించి వివిధ కారణాలను తెలుపుతూ సక్రమంగా పరిష్కరించలేదని ఫిర్యాదారుల అభిప్రాయాన్ని థ్రీ ఆడిట్ కమిటీకి వెలిబుచ్చడం జరిగిందన్నారు. జిల్లా అధికారులు వీటిని పున్ణ పరిశీలన చేసి లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి



పాలకోడేరు:-ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, వరి పంటను రక్షించుకునేందుకు రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య అన్నారు. శృంగవృక్షం, పెన్నాడ, గొరగనముడి, విస్సాకోడేరు గ్రామాల్లో గురువారం పర్యటించి వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సుచనలు, సలహాలు అందజేసి మాట్లాడారు. మండలంలో 180 ఎకరాలు భారీ వర్షాలకు ముంపునకు గురయ్యాయన్నారు. రైతులు పంట పొలాలలో ఉన్న వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బయటికి తీసివేయాలన్నారు. రైతులు అధైర్య పడొద్దని చెప్పారు.

# చంద్రబాబుకు జగన్ దీపావళి ట్వీట్..!

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి దీపావళి వేళ వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. తాజాగా లండన్ టూర్ ముగించుకుని తిరిగి వచ్చిన జగన్.. వచ్చీ రాగానే చంద్రబాబును టార్గెట్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల హామీల్ని దాదాపుగా అమలు చేసేశామని అధికార పార్టీ చెప్పుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ గతంలో ఇచ్చిన ఒక్క హామీ అయినా పూర్తిగా అమలు చేశారా అని జగన్ ప్రశ్నించారు.మీరూ, మీ కూటమి ఇంటింటా వెలిగిస్తాం అన్న దీపాల్లో ఏ ఒక్క దీపం అయినా, మీ ఈ 18 నెలల కాలంలో వెలిగిందా? ఆ సంతృప్తి ఎవరికైనా ఉందా? అని జగన్ చంద్రబాబును ప్రశ్నించారు. నిరుద్యోగులందరికీ



నెలకు రూ.3వేల చొప్పున భృతి, ప్రతి అక్కా చెల్లెమ్మకూ నెల నెలా రూ.1500, సంవత్సరానికి రూ.18,000, 50 ఏళ్లకే పెన్షన్, నెల నెలా రూ.4వేలు, ప్రతి రైతుకూ ఏడాదికి రూ.20,000, పీఎం కిసాన్ కాకుండా ఇస్తానంటూ మీరు ఇచ్చిన మాట అమలు చేశారా అని ప్రశ్నించారు. అలాగే ఎంతమంది పిల్లలు ఉన్నా, ఆ పిల్లలందరికీ, ప్రతి ఒక్కరికీ ఏటా రూ.15,000, ప్రతి ఇంటికీ ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఈ రెండేళ్లలో 6 సిలిండర్లు, అక్క చెల్లెమ్మలందరికీ ఎక్కడికైనా, ఏ బస్సులో అయినా ఉచిత ప్రయాణం, ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశారా అని జగన్ ప్రశ్నించారు. ఇవన్నీ వెలగని దీపాలో...లేక చేశాం అంటే చేశాం అన్నట్టుగా వెలిగించిన అరకొర దీపాలా..? లేక మీరు రాకముందు వరకూ దేదీప్యమానంగా వెలుగుతున్న దీపాలను ఆర్పడమా? అని వరుస ప్రశ్నలు సంధించారు. వీటితోపాటు స్కూళ్లు, ఆస్పత్రులు, విద్యా, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్, పారదర్శకత ఇవన్నీకూడా వెలగని దీపాలే కదా అని ప్రశ్నించారు. మా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 2019-24 మధ్య... ఇంటింటికీ అందిన డీబీటీ అనే ఇంధనం ద్వారా దేదీప్యమానంగా వెలిగిన దాదాపు 30 పథకాలు అనే దీపాలను మొత్తం ఆర్పేసిన మీరు, ఇంటింటా నెలకొన్న చీకటికి ప్రతినిధులు అని గుర్తుచేస్తూ జగన్ ముగించారు.

# ఆరోగ్య కేంద్రాల్లో నిత్యం వైద్యసేవలు అందాలి




పల్నాడు జిల్లా :- జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24ఐ7 వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. షిఫ్టుల వారీగా విధులు కేటాయించి స్టాఫ్ నర్సులు అన్ని వేళలా డ్యూటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నరసరావుపేటలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్యారోగ్య శాఖపై గురువారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవలు మెరుగుపరిచేందుకు మండలాల వారీగా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్లు, కొరత ఉన్నా ఇతర సిబ్బంది నియామక ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. చెంచులకు ఆరోగ్యశ్రీ, జన ఆరోగ్య యోజన కార్డులు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రవి, డిప్యూటీ డీఎంహెచ్ఓ పద్మావతి, డీసీహెచ్ఎస్ ప్రసూన, పంచాయతీ రాజ్ ఎస్ఈ కె.ముత్తయ్య పాల్గొన్నారు. కార్తీక మాసంలో ఆలయాల వద్ద ఏర్పాట్లపై సమీక్ష కార్తీక మాసం సందర్భంగా ఆలయాల్లో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్‌తోపాటు ఎస్పీ బి.కృష్ణారావు సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖ దేవాలయాలైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం, అమరావతి, దైద, మల్లేశ్వరస్వామీ దేవాలయం, చేజర్ల ఆలయాలకు సందర్శకులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్ద ఆలయాలకుతాకిడి ఎక్కువగా ఉంటుందని, తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. రాకపోకలకు, అన్నదానానికి, ప్రసాదానికి, దర్శనానికి, తాగునీటికి, పారిశు

ధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి ఆలయంలో మెడికల్ క్యాంపులు, బస్సు సౌకర్యం నిరంతర విద్యుత్, సిసి కెమెరాలు, వర్షాలను తట్టుకునేలా టెంట్లు వేయాలని ఆదేశించారు. నదులు వెంట ఉన్న ఆలయాలకు భద్రత పెంచేందుకు, తగిన పోలీస్ సౌకర్యం, క్యూ లైన్స్, పడవలు, గజఈత గాళ్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ, సందర్శకుల రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక క్యూలైన్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎ.మురళి, అటవీ శాఖ అధికారి కృష్ణప్రియ, నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల ఆర్డీఓలు, డిఎస్పిలు, దేవాదాయ శాఖ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ ఉద్యోగులకు దీపావళి కానుక విడుదల..!






రాష్ట్రంలో ఉద్యోగులు పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలపై ఎప్పటి నుంచో పోరాటాలు చేస్తున్నారు. దసరాకు ఇందులో ఒక డీఏ అయినా విడుదల చేస్తారని భావించినా అలా జరగలేదు. దీంతో దీపావళి కానుకగా అయినా ఇవ్వాలని సర్కార్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తొలుత ఉద్యోగ సంఘాలతో మంత్రుల కమిటీ చర్చలు జరిపించింది. అనంతరం ఉద్యోగ సంఘాల నేతలతో నేరుగా సీఎం చంద్రబాబే మాట్లాడారు. అనంతరం ఒక డీఏ బకాయి విడుదలకు అంగీకారం తెలిపారు.అయితే ఈ డీఏ బకాయి ఎప్పటి నుంచి ఇస్తారన్న దానిపై క్లారిటీ ఇవ్వలేదు. నవంబర్ 1న ఇస్తామని మాత్రమే వెల్లడించారు. కానీ ఇవాళ అనూహ్యంగా దీపావళి కానుకగా ఒక డీఏ బకాయిల్ని గతేడాది జనవరి నుంచి వర్తింపచేస్తూ విడుదల చేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగులకు కరవు భత్యాన్ని 01.01.2024 నుండి మూల వేతనంలో 33.67% నుండి 37.31% కి సవరించి, 3.64% పెంపుదలతో ఇస్తున్నట్లు జీవోలో పేర్కొన్నారు.అలాగే ఈ డీఏ బకాయిల విడుదలను రాష్ట్రంలో జడ్పీ, మండల పరిషత్, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సంస్థలు, ఎయిడెడ్ పాలిటెక్నిక్ లతో సహా ఎయిడెడ్ సంస్థల ఉద్యోగులు, యూనివర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ లకు కూడా వర్తింపచేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే యూజీసీ పే స్కేళ్లు తీసుకుంటున్న ఉద్యోగులకు 230 శాతం నుంచి 239 శాతానికి డీఏను సవరిస్తున్నట్లు తెలిపింది.

# వైసీపీ నెత్తిన పాలు పోసిన కేంద్రం- ఎవరూ ఊహించని అస్త్రం

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పురుడు పోసుకున్న మెడికల్ కాలేజీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో ప్రైవేట్‌పరం చేయడం పట్ల తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. దీనిపై వైఎస్ఆర్సీపీ



పోరుబాట పట్టింది. వరుసగా రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తూ వస్తోంది. వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కాలేజీని సైతం సందర్శించారు. ప్రైవేటీకరణ, పీపీపీ విధానానికి మద్దతుగా జనం మద్దతను కూడగట్టారు. అదే సమయంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టింది వైఎస్ఆర్సీపీ. ప్రస్తుతం ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా సాగుతోంది. సేకరించిన సంతకాలన్నింటినీ గవర్నర్ కు అందజేయనున్నారు జగన్. ఈ పరిస్థితుల మధ్య కేంద్రం అనూహ్య నిర్ణయాన్ని తీసుకుంది. ఇక్కడి ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్లను భారీగా పెంచింది. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాలిటీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల మంజూరు చేసింది. వాటిని భర్తీ చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను నేషనల్ మెడికల్ కమిషన్ ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. దీనిపై వైఎస్ఆర్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్పందించారు. రాష్ట్రానికి పీజీ సీట్లను కేటాయించడం ద్వారా చంద్రబాబు ప్రభుత్వ విషప్రచారనికి తెరపడిందని తేల్చి చెప్పారు. జగన్ హయాంలో మెడికల్ కాలేజీలే కట్టలేదంటూ, పాత ఫొటోలతో దుష్ప్రచారం చేసిన మంత్రులు.. కాలేజీలు కట్టకపోతే ఎన్ ఎమ్ సీ పీజీ సీట్లు ఎందుకు కేటాయించిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు చూస్తే ప్రజలకు జగనే గుర్తుకువస్తాడనే కారణంతోనే పీపీపీ పేరుతో వాటిని తమ వారికి కట్టబెప్పే కుట్రకు టీడీపీ కూటమి ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ప్రజలకు మంచి జరగాలని, పేదలు నాణ్యమైన వైద్యం, డాక్టరు కావాలన్న పేదవాడి కల నిజం కావాలని జగన్ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం పదే, పదే చెబుతుంటే మరోవైపు చంద్రబాబుతో సహా మంత్రులు, ఇతర కూటమి నేతలు అసలు మెడికల్ కాలేజీలే కట్టలేదని దుష్ప్రచారం చేశారని అన్నారు. అదే సమయంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ జగన్ హయాంలో నిర్మాణం పూర్తి చేసుకుని క్లాసులు ప్రారంభమైన అయిదు మెడికల్ కాలేజీలకు పీజీ సీట్లను మంజూరు చేసిందని, దీనికి టీడీపీ కూటమి ప్రభుత్వం ఏమని సమాధానం చెబుతుందని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయాలు రావాల్సిన చోట ప్రైవేటు వ్యక్తులకు అమ్ముడుపోయి వారికి ప్రభుత్వ ఆస్తులను పప్పు, బెల్లాల్లా ధారాధత్తం చేస్తున్నారని మండిపడ్డారు.

# నూతన ఉపాధ్యాయులకు రెడ్‌క్రాస్ సత్కారం

పల్నాడు జిల్లా:- డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ డిఎస్సీ ద్వారా పల్నాడు జిల్లాలో 56 మంది ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థులను మార్కుల కోసమే కాకుండా ఉన్నత విలువలను, సమాజసేవలను విద్యార్థులకు నేర్పి ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దే శక్తి సామర్థ్యం ఉపాధ్యాయులకు ఉందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి, డిఇఒ



ఎల్.చంద్రకళ, ఆర్‌డిఒ కె.మధులత మాట్లాడుతూ భవిష్యత్తును మార్చుకునే శక్తిని గురువు మాత్రమే ప్రసాదిస్తాడని, తల్లిదండ్రుల తర్వాత కూడా అంత గొప్ప ఉన్నత స్థానాన్ని సమాజం గురువులకు ఇచ్చిందిని చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిపేలా విద్యాబోధన చేయాలన్నారు. రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా ఛైర్మన్, ఎంఎఎం విద్యా సంస్థల ఛైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు తమ ఉద్యోగాన్ని వృత్తిలా కాకుండా భావి భారత పౌరులను సమాజానికి అందించే ఉత్తమ బాధ్యతగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్ ఛైర్మన్ కె.ఎం ఎన్.వి శ్రీనివాసగుప్తా, కోశాధికారి నంద్యాల రాం ప్రసాద్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు బత్తుల మురళి, విన్సెంట్ పాల్, డాక్టర్ సృజనా, భుజంగ రావు పాల్గొన్నారు.

# మద్యం కల్తీ నిజమే




కలెక్టరేట్ (కృష్ణా) : మద్యం కల్తీ నిజమేనని, దీనిపై ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ జరిపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఇబ్రహీంపట్నంలో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను గుంటూరులోని ల్యాబ్‌కు పంపించామన్నారు. ల్యాబ్ రిపోర్టుల ప్రకారం మద్యం కల్తీ నిజమేనని, అయితే గతంలో ఉన్నట్లుగా ప్రమాదకరమైన రసాయనాలు ఏవీ నిర్ధారణ కాలేదని చెప్పారు. నివేదికలు బయటకు రాకముందే వైసిపి నేతలు, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు కేసులో ప్రధాన నిందితుడు జనార్ధనరావు స్పష్టం చేశారన్నారు. జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నం, మొలకలచెరువులో మద్యం కల్తీ చేసినట్లు, అదే సమయంలో జనార్ధన్‌రావు తన ఇంటికొచ్చినట్లు జోగి రమేష్ కుడా అంగీకరించారని అన్నారు. కల్తీ మద్యం కేసులో వైసిపి నేతల పాత్ర, ప్రభుత్వంపై చేసిన కుట్ర బయటపడుతుండడంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల దృష్టి మరల్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. హెూలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం రాష్ట్రంలో అమలు కావడం లేదని పేర్ని నాని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. హెూలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థ 2014-19 మధ్యనే తీసుకొచ్చామని చెప్పారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2019-24 మధ్య మొత్తం వ్యవస్థను నాశనం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో రూ.99 మద్యం బ్రాండ్లు ఆపేశామని పేర్ని నాని చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో మద్యం కల్తీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. అందుకే ఎపి సురక్షా యాప్ తీసుకొచ్చామని, ప్రతి బాటిల్ స్కాన్ చేస్తూ కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. కానీ, ఒక్క ఫిర్యాదు కూడా రాలేదన్నారు. మద్యం కల్తీ కేసులో నేరస్తులందరిపైనా చర్యలుంటాయని తెలిపారు.

# కొండవీడు కోటలో ట్రెక్కింగ్, బోటింగ్‌పై దృష్టి

పల్నాడు జిల్లా :- రాష్ట్ర రాజధాని అమరావతికి అతి సమీపంలోని పర్యాటక ప్రాంతమైన కొండవీడు కోటను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. కోట అభివృద్ధికి అటవీ శాఖ, పర్యాటక శాఖల నుంచి అనుమతులు, నిధులు కోరుతున్నామని, పరిశ్రమల సీఎస్ఆర్ నిధులను ఉపయోగించుకునే అవకాశాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. కొండవీడు కోటను జిల్లా కలెక్టర్ గురువారం సందర్శించారు. కోటకు చేరుకునే ఘాటు రోడ్డు



అద్భుతంగా ఉందని, ఘాటు రోడ్డును ప్రధాన రహదారులతో కలిపే రోడ్డు మార్గం మరమ్మతులను త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. కాయకింగ్, ట్రెక్కింగ్, బోటింగ్ కోసం వస్తున్న పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించాలన్నారు. వీటితో పాటూ నైట్ క్యాంపింగ్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. 6 నెలల్లో పాత కోటయ్య గుడికి మెట్లదారి కోటప్పకొండ పాత కోటయ్య గుడికి 6 నెలల్లో మెట్ల దారి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. కోటప్పకొండను సందర్శించిన సందర్భంగా ఎకో పార్కు, చిల్డ్రన్స్ పార్కు, నగరవనాలను పరిశీలించారు. రానున్న కార్తీక మాసం, సంక్రాంతి, శివరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని కోటప్పకొండకు వచ్చే వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కోటప్పకొండపై ఆధ్యాత్మిక పర్యాటకంతో పాటూ ఎకో టూరిజం, సైట్ సీయింగ్ వంటి ఆహ్లాదక పర్యాటకానికి అవకాశాలున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, ఆర్డీఓ కె.మధులత, కోటప్పకొండ ఆలయ ఇఓ చంద్రశేఖర్, జిల్లా దేవదాయ శాఖాధికారి పాల్గొన్నారు.

# పరిశ్రమల వృద్ధి, ఉపాధి కల్పన కోసం డ్రైవ్



పల్నాడు జిల్లా :-పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి, శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఎపిఐఐసి ఇండిస్ట్రియల్ పార్ట్నర్‌షిప్ డ్రైవ్‌లో భాగంగా విస్తృత కార్యక్రమాలు ప్రారంభించినట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను నరసరావుపేటలోని తన కార్యాలయంలో కలెక్టర్ బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణా సమానంగా ముందుకు సాగాలన్నారు. పరిశ్రమల మౌలిక సదుపాయాల ఆధునీకరణ, స్థిరమైన అభివృద్ధి చర్యలు, పరిశ్రమలు, పెట్టుబడుల ప్రోత్సాహ కార్యక్రమాలు, శుభ్రత %-% పారిశుధ్య డ్రైవ్, మొక్కల నాటే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. శుభ్రమైన పారిశ్రామిక వాడలు స్థాపన, పెట్టుబడిదారుల సహకారం ద్వారా పరిశ్రమల వృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా వచ్చే నెల 15 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# విచారణ చేస్తున్న పల్నాడు డిఇఒ చంద్రకళ

సత్తెనపల్లి రూరల్ :- విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుణ్ణి విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారు. సత్తెనపల్లి మండలం ఫణిదం జెడ్పి పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుడు జోర్డాన్ బాబు 10వ తరగతి విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో గ్రామస్తులు, బాలికల తల్లిదండ్రులు మంగళవారం దేహశుద్ధి చేశారు. దీనిపై గ్రామస్తుల ఫిర్యాదు నేపథ్యంలో పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, సత్తెనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఏసుబాబు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. బాలికలతో, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో విడివిడిగా మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ఉ పాధ్యాయుడు జోర్డాన్‌బాబును సస్పెండ్ చేస్తూ డిఇఒ ఉత్తర్వులిచ్చారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి పలు వివరాలు అడిగారు. డిఇఒ వెంట ఎంఇఒ ఎ.శ్రీనివాసరావు ఉన్నారు.

# ఏపీలో ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ఆరోగ్య శ్రీ..! చేతులెత్తేసిన ప్రైవేట్ ?




ఏపీలో ఆరోగ్యశ్రీ(ఎన్టీఆర్ వైద్యసేవ) పథకం అమల్లో భాగంగా చేసిన చికిత్సలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు అందకపోవడం, వాటిపై ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో స్పెషాలిటీ ఆస్పత్రులు సేవల్ని నిలిపేశాయి. ఆరు రోజులుగా ఈ పథకం కింద చికిత్సలు చేయకపోవడంతో రోగులు సొంత ఖర్చుతో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అయినా ప్రభుత్వం నుంచి ఆశించిన స్పందన రాకపోవడంతో ఇవాళ స్పెషాలిటీ ఆస్పత్రులు కీలక ప్రకటన విడుదల చేశాయి. గత 6 రోజులుగా ఆశా (ANDHRA PRADESH SPECIALITY HOSPITALS ASSOCIATION) ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేశాయని తెలిపారు. ఈ సమ్మె ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులపై రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాల ఉదాసీనత కారణంగా చేయాల్సి వస్తోందన్నారు. ఇది పూర్తిగా రాజకీయాలకు అతీతంగా ఆసుపత్రుల నిర్వహణ భారమై , మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న నేపథ్యంలో చేపట్టాల్సి వస్తోందన్నారు. పేద, మధ్యతరగతి పేషంట్ల కు కనీస వైద్య సేవలు పొందే స్థోమత లేని ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ పథకం హాస్పిటల్స్ యాజమాన్యాలు తీసుకోక తప్పని పరిస్థితి ఉందన్నారు. తీసుకున్నాక వయబిలిటి ఉండదని, కనీస మందులు, పరికరాలు తదితర ఖర్చులు సరిపోయేటట్లైనా ప్రస్తుత ప్యాకేజీలు లేవని తేల్చేశారు. ఈ పథకాన్ని డా. రాజశేఖరరెడ్డి 2007లో ప్రవేశపెట్టారని, తర్వాత ఈ పథకంలో ద్రవ్యోల్బణం ప్రకారం ప్యాకేజ్ ల రేట్ల సవరణలు అతి తక్కువగా జరిగాయన్నారు. ఇదే సమయంలో ప్రొసీజర్స్ లో వాడే పరికరాలు, సామాగ్రి ఖర్చు, బ్యాంక్ ఈఎంఐలు వంటి ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. కనీసం 5 కోట్ల పెట్టుబడి లేకుండా చిన్న హాస్పిటల్ కూడా ప్రారంభించలేని విధంగా ఖర్చులు పెరిగాయన్నారు. ఉదాహరణకు ఫిలిప్స్ ఎఫ్ డీ 10 క్యాథ్ లాబ్ 2017లో 2.8 కోట్లుండగా దాని సమాన వెర్షన్ ప్రస్తుతం 4.5 కోట్లుగా ఉందన్నారు. ఇలా ప్రతీ సామాగ్రి ఖర్చు పెరిగిందన్నారు. అయితే ప్యాకేజ్ లను ద్రవ్యోల్బణాన్ని అనుసరించి సవరించాల్సింది పోయి, సమాజంలో 95% కు పైబడి, సంపన్న వర్గాలకు కూడా ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ ని ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. పేదవాడి ఆరోగ్య సంరక్షణ కోసం ప్రైవేట్ హాస్పిటల్స్ కట్టుబడబట్టే ఇన్ని వేల కోట్ల బకాయిలను భరిస్తూ వచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ స్కీం అమలు చేయడానికి ప్రభుత్వం బదులు హాస్పిటల్స్ ఖర్చు పెట్టి, చకోర పక్షుల్లా ఎదురు చూడటం సరిపోతోందని, అనేక సందర్భాల్లో 5 శాతం లాభం కూడా లేదన్నారు. రాష్ట్రంలో ఒక్కొక్క హాస్పిటల్ మీద 2-5 కోట్ల రుణభారం పడిందని, గవర్నమెంట్ స్కీం అమలు కోసం హాస్పిటల్స్ వాస్తవానికి స్థోమత మించి అప్పులు చేసి నడపాల్సిన పరిస్థితి ఉందన్నారు. స్కీం లో నడపకపోతే మూసేయాల్సిన పరిస్థితి. స్కీంలో నడిపితే అప్పుల బాధ ఉందన్నారు. వాస్తవానికి ఈ స్కీం ప్రభుత్వ హాస్పిటల్స్ కు పరిమితం చేస్తేనే ప్రైవేటు ఆసుపత్రులకు మంచిదని, లేదా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఆసుపత్రుల మాదిరిగా జీత భత్యాలు ప్రభుత్వమే భరిస్తే ప్రస్తుతం నడుస్తున్న ప్యాకేజీలు సరిపోతాయన్నారు. పేషెంట్లు తమ బాధ అర్థం చేసుకుని తమకు రావాల్సిన బకాయిల కోసం చేస్తున్న సమ్మె కు మద్దతు తెలపాలని కోరారు.

# ఏపీలో వారందరి పింఛన్‌లు కట్.. ఈ రూల్ తెలుసుకోకపోతే ఇబ్బందే



గత ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరిగాయని, ముఖ్యంగా దివ్యాంగుల పింఛన్లలో అవకతవకలున్నాయని కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టింది. అర్హత లేని వారికి నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం మరో అవకాశం కల్పించి వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది. 40% కంటే తక్కువ వైకల్యం ఉన్నవారి పింఛన్లు రద్దు చేసి, అనర్హుల్లో 60 ఏళ్లు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేస్తారు. ఈ ప్రక్రియ మూడు నెలలు పట్టనుంది.

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు కూటమి ప్రభుత్వం నకిలీ పింఛన్ల అంశంపై విచారణ చేపట్టింది. నకిలీ పింఛన్లను గుర్తించడానికి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా దివ్యాంగులకు, హెల్త్ కేటగిరిలో ఇచ్చే పింఛన్లలో జరిగిన అక్రమాలను పరిశీలించడానికి ప్రభుత్వం వైద్య బృందాలను నియమించింది. . దివ్యాంగుల వైకల్యం స్థాయిని పరిశీలించి, అర్హత లేని వారికి గత ఆగస్టులో ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ అర్హత లేని వారికి పింఛను నిలిపివేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గతంలో నోటీసులు జారీ చేసినా, ప్రభుత్వం వారికి మరో అవకాశం కల్పించింది. వారి వైకల్యంపై పునఃపరిశీలనకు మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం తరువాత నిర్ణయించింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల సంక్షేమ కార్యదర్శులు, డీఆర్డీఏ సిబ్బంది ద్వారా దరఖాస్తుదారులకు సమాచారం అందించారు.పింఛన్ల విషయంలో నోటీసులు అందుకుని అప్పీలు చేసుకున్న వారి అర్హతలను నిర్ధారించడానికి అధికారులు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పింఛన్ల విషయంలో అప్పీలు చేసుకున్న వారి అర్హతలను అధికారులు ఇప్పుడు వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించనున్నారు. సదరం ధ్రువపత్రాలను పరిశీలించడంతో పాటు, వైకల్య శాతాన్ని కూడా నిశితంగా తనిఖీ చేస్తారు. ఈ పూర్తి వివరాలను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)కు, ప్రభుత్వానికి పంపించనున్నారు. వైద్య పరీక్షల్లో 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నట్లు తేలితే, వారి పింఛన్లను రద్దు చేస్తారు. . అనర్హుల్లో 60 ఏళ్లు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్లను మంజూరు చేస్తారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన వారికే పింఛన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒకవేళ ఈ పరీక్షలకు హాజరుకాకపోతే పింఛన్ కట్ చేస్తారు.. ఈ రూల్ గురించి తెలుసుకోండి.రాష్ట్రంలో పింఛనుదారులకు వైద్య పరీక్షలు బుధ, గురు, శుక్రవారాల్లో జరుగుతాయి. ప్రతి కేంద్రంలో రోజుకు 100 నుంచి 130 మందిని పరీక్షిస్తారు. గతంలో పరీక్షలు చేయించుకున్న చోట కాకుండా, వేరే ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకునేలా 'జంబ్లింగ్' పద్ధతిలో కేటాయింపులు చేశారు.పింఛనుదారులకు ఏ రోజు ఏ ఆసుపత్రికి వెళ్లాలో సమాచారం అందిస్తున్నారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో మొదటి విడత పరీక్షలు జరిగాయి. కొన్ని జిల్లాల్లో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి. అయితే దీపావళి పండుగ తర్వాత ఈ నెల 22, 23, 24, 29, 30, 31 తేదీల్లో నిర్వహించనున్నారు. ఇలా ప్రతి వారం మూడు రోజులు పరీక్షలు కొనసాగుతాయి. వైకల్యాన్ని నిర్ధారించడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలన్నీ పూర్తయ్యేసరికి సుమారు మూడు నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# సీఎం చంద్రబాబుకి మాజీ మంత్రి జోగి రమేష్ ఛాలెంజ్

‘నా కులం మిమ్మల్ని వదిలిపెట్టదు.. రెడ్ బుక్‌కి ఫైర్ పుట్టిస్తా.. దమ్ముంటే రా’ కల్తీ మద్యం కేసు ప్రధాన నిందితుడు జనార్దన్‌రావు వీడియోపై మాజీ మంత్రి జోగి రమేష్ స్పందించారు. దమ్ముంటే తిరుపతి వచ్చి ప్రమాణం చేయాలని సీఎం చంద్రబాబుకి సవాల్ చేశారు. తాను ఏ తప్పు చేయలేదని.. తనను ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసుకు తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అయితే జోగి రమేష్‌పై నకిలీ మద్యం కేసు నిందితుడు జనార్ధన్ రావు చేసిన ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.. ఈ క్రమంలో మాజీ మంత్రి స్పందించి ఈ అంశంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.

# రాజమండ్రిలో ‘పోలీస్ కమేమరేషన్ డే’



రాజమండ్రిలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన ‘పోలీస్ కమేమరేషన్ డే’ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమరులైన పోలీసు సిబ్బందికి ఘన నివాళులు అర్పించారు. మంత్రి కందుల దుర్గేశ్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ పాల్గొని అమరులకు పుష్పాంజలి ఘటించారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కందుల అన్నారు.

# తాళ్లపూడిలో నేటి చికెన్ ధరలు ఇలా!

తాళ్లపూడి మండల వ్యాప్తంగా చికెన్ ధరలు స్వల్పంగా తగ్గాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో కిలో చికెన్ కిలో రూ.200 – 220 మధ్య విక్రయిస్తున్నారు. నాటుకోడి కిలో రూ.600, మేక మాంసం కిలో రూ.800 వద్ద అమ్మకాలు జరిగాయి. మరో నాలుగు రోజుల్లో కార్తీక మాసం ప్రారంభం కావడం, స్వామి మాలధారులు పెరగడంతో వచ్చే వారం చికెన్ ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.



# ప్రకాశం జిల్లా ‘పోలీస్ సింగం’ ఈయనే.!



నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం. ఈ నేపథ్యంలో పలువురు పోలీసు అమరవీరులను స్మరించుకోవాల్సిందే. ప్రకాశం జిల్లాకు చెందిన ఎందరో పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తూ అమరులయ్యారు. వారిలో ఒంగోలుకు చెందిన జాన్ వెస్లీ IPS ఒకరు. ఈయన YS రాజశేఖర్‌రెడ్డి భద్రతా అధికారిగా విధులు నిర్వహించారు.

2009లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో YSRతో సహా జాన్‌వెస్లీ విధినిర్వహణలోనే ప్రాణాలు విడిచారు.

# ఏం జరిగినా పవన్‌కు అంటగట్టే ప్రయత్నం: వైసీపీపై జనసేన నేత ఆగ్రహం

ఏం జరిగినా దానిని జనసేన పార్టీకి, అధినేత పవన్ కళ్యాణ్‌కు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని జనసేన నేత మండిపడ్డారు. ఒక సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసే పార్టీ జనసేన అని స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలో తిరుమలశెట్టి లక్ష్మయ్యనాయుడు హత్య ఘటనను ఎవరైనా ఖండించాల్సిందే అని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆ ఘటనకు బాధ్యులైన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏం జరిగినా దానిని జనసేన పార్టీకి, అధినేత పవన్ కళ్యాణ్‌కు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసే పార్టీ జనసేన అని స్పష్టం చేశారు.రాజకీయ లబ్ధి కోసం కులాలకు అంటగట్టడం సరైన విధానం కాదన్నారు. పవన్ కళ్యాణ్ స్పందించిన ఎన్నో ఘటనల్లో బాధితులకు న్యాయం జరిగిందని గుర్తుచేశారు. చనిపోయిన వ్యక్తి గురించి తాము మాట్లాడటం లేదన్నారు. చంపిన వ్యక్తిని నిలువునా ఉరితీయాలనే వైసీపీ నాయకులు వస్తారా అని పలకరింపులను కూడా వైసీపీ చేస్తున్నారని గాదె ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ బలరామకృష్ణ కందుకూరులో రాజకీయం చేసి కులాల మధ్య జనసేన ఎమ్మెల్యే బత్తుల హత్యను పవన్ కళ్యాణ్‌కు, సిగ్గుచేటన్నారు. కుటుంబంలో హత్య జరిగినట్టు కుటుంబ వైసీపీ పాలనలో నేతలు



నినాదంతో అక్కడికి వెళదామని.. నవాల్ విసిరారు. నాయకులు రాజకీయం వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో జోలికి వస్తే..: ఎమ్మెల్యే జరిగిన హత్యను వైసీపీ విద్వేషాలు రెచ్చగొడుతోందని బలరామకృష్ణ మండిపడ్డారు. జనసేనకు ఆపాదించటం ఆర్థికపరమైన లావాదేవీల వల్ల సభ్యులే చెబుతున్నారని తెలిపారు. ఎవరినైనా పరామర్శించారా అని ప్రశ్నించారు. జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుంచి ప్రజలను పరామర్శించిటానికి ఎప్పుడైనా బయటకు వచ్చారా అని నిలదీశారు. కాపు కార్పోరేషన్ ఛైర్మన్‌గా పనిచేసిన జక్కంపూడి రాజా, జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబులు కాపులను ఏమైనా ఉద్ధరించారా అంటూ ఫైర్ అయ్యారు. కాపు వీరమహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కంపూడి రాజా ఆత్మ విమర్శలు చేసుకోవాలన్నారు. దళిత డ్రైవర్‌ను హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును జక్కంపూడి కుటుంబం భుజాలుపై మోశారని మండిపడ్డారు. దళితుడ్ని హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుపై ఆ పార్టీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ జోలికి వస్తే జనసేన నేతలు, వీరమహిళలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాపు, కమ్మ సామాజిక వర్గాల మధ్య ఎక్కడా విబేధాలు లేవని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు.

# కర్నూలు బస్సులో 20మంది సజీవదహనం ఘటన.

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా సమీపంలోని చిన్నటేకూరు వద్ద ఈ తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు మంటల్లో చిక్కుకుని 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనం అయిన సంఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. దాదాపు 40 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుండి బెంగళూరుకు వెళ్తున్న బస్సు ఈ ప్రమాదానికి గురయ్యింది. ఈ బస్సు ప్రమాద ఘటన పైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు.బస్సులో ప్రయాణికుల సజీవ దహనం ఘటనపై పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన బస్ కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్ దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం



చోటుచేసుకున్న ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ ఘటనలో 20మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.రవాణా శాఖ వారికి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం తరపున సూచించడం జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బస్సు దగ్ధం ఘటనపై స్పందించిన హోం మంత్రి వంగలపూడి అనిత మరోవైపు ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కర్నూలు జిల్లా, చిన్నటేకూరు గ్రామం సమీపంలో జరిగిన దురదృష్టకరమైన బస్సు అగ్ని ప్రమాదం చాలా బాధాకరం అన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నా అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

# రాజమండ్రిలో ఈ నెల 25న జాబ్ మేళా



ఈ నెల 25వ తేదీన రాజమండ్రిలోని జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న వికాస కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ జాబ్ మేళాలో టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆమె వివరించారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నవంబర్ 7న ఏపీ కేబినెట్ భేటీ.. వాటిపైనే చర్చ!



ఏపీ కేబినెట్ నవంబర్ 7న భేటీ కానుంది. విశాఖ వేదికగా జరిగే పెట్టుబడుల సదస్సుపై మంత్రి వర్గం చర్చించనుంది. మంత్రులు అందరికీ సదస్సు నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు. ఏపీ కేబినెట్ నవంబర్ 7న భేటీ కానుంది. విశాఖ వేదికగా జరిగే పెట్టుబడుల సదస్సుపై మంత్రి వర్గం చర్చించనుంది. మంత్రులు అందరికీ సదస్సు నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు. ఇప్పటికే ఏర్పాట్లపై మంత్రి వర్గ ఉప సంఘం నియామకమైన విషయం తెలిసిందే.

# మాటలు కాదు, చేతల్లో చూపించే నేత ప్రధాని మోదీ..



సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోదీ మనందరి భవిష్యత్తును కాపాడే నేతని.. సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 25 ఏళ్లుగా దేశానికి అద్భుతంగా అహర్నిశలు సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.మనశక్తి ఏంటో ఆపరేషన్ సింధూర్‌తో మోదీ చూపించారని.. రాబోయే శతాబ్దాలకు మోదీ పునాది వేశారని చంద్రబాబు పేర్కొన్నారు. 2038నాటికి రెండో ఆర్థిక శక్తిగా ఎదుగుతామన్నారు. మాటలు కాదు, చేతల్లో చూపించే నేత అని.. ఇలాంటి నేతను తన రాజకీయ జీవితంలో చూడలేదన్నారు. చాలామంది ప్రధానమంత్రులతో పనిచేశానని.. కానీ.. ప్రధాని మోదీ లాంటి వ్యక్తిని చూడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. వన్ నేషన్, వన్ ట్యాక్స్, వన్ మార్కెట్ తెచ్చారని జీఎస్టీతో ప్రతి కుటుంబానికి ఏటా రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. అన్ని వర్గాలకు మేలుచేసేలా మోదీ సంస్కరణలు ఉన్నాయన్నారు.

# మరో బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ లేటెస్ట్ వెదర్ రిపోర్ట్ ఇదిగో..




తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరో పిడుగులాంటి వార్త చెప్పింది వాతావరణ శాఖ.. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. దీని ప్రభావంతో వచ్చే మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. పిడుగులతో పాటు.. భారీ గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. నైరుతి బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడన ప్రాంతం ఈరోజు అక్టోబర్ 21, 2025న , 0830 గంటల సమయానికి అదే ప్రాంతంలో బాగా గుర్తించబడిన అల్పపీడన ప్రాంతంగా మారింది.. సంబంధిత ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ, బుధవారం 22 అక్టోబర్ 2025 మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు– దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకుని ఉన్న నైరుతి, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఆ తరువాత, ఇది పశ్చిమ–వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి %–% దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతూ తదుపరి 24 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది.అల్పపీడనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం.. రాబోయే 36 గంటల్లో నైరుతి, పశ్చిమమధ్య

బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది.. దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దక్షిణ కోస్తా, రాయలసీమకు భారీవర్ష సూచన చేసింది. అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 ప్రజల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని.. చెట్ల కింద నిలబడరాదని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రకటనలో తెలిపారు.

## ఇంకా ధనిక పార్టీగా వైసిపి.. విరాళాలు ఎంతో తెలుసా?



ప్రాంతీయ పార్టీలకు విరాళాల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి తన సత్తా చాటింది. 2024-25 లో భారీగా విరాళాలు దక్కించుకున్నట్లు కేంద్ర ఆడిట్ సంస్థ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ వెల్లడించింది. భారత ఎన్నికల సంఘానికి ఆ రాజకీయ పార్టీలు సమర్పించిన విరాళాల ఆధారంగా ఈ రిపోర్టును రూపొందించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 140 కోట్ల రూపాయలకు పైగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విరాళాలు రావడం విశేషం. వైసిపి అధికారానికి దూరమైనా.. ఆ పార్టీ ధనిక పార్టీగా గుర్తింపు దక్కించుకోవడం విశేషం. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ప్రాంతీయ పార్టీలకు విరాళాలు విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తొలి 5 స్థానాల్లో కొనసాగుతూ వస్తోంది. ఇప్పుడు అధికారానికి దూరమైన ఆ పార్టీకి విరాళాలు తగ్గడం లేదు. సాధారణంగా రాజకీయ పార్టీలకు విరాళాలు అనేవి కామన్. అన్ని పార్టీలకు విరాళాలు అందించే సంస్థలు, పారిశ్రామిక యాజమాన్యాలు ఉంటాయి. అయితే ఫలానా పార్టీ అధికారంలోకి వస్తుందని.. ఫలానా పార్టీ తమకు మంచి చేసిందన్న కోణంలో ఆలోచించి ఈ విరాళాలు ఉంటాయి. వైసిపి 2019 నుంచి 2024 మధ్య అధికారంలో ఉంది. స్వతహాగా జగన్మోహన్ రెడ్డి పారిశ్రామికవేత్తగా రాణించారు. ఆపై దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు. అందుకే భారీగా విరాళాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చినట్లు తెలుస్తోంది.వైసిపి అధికారం కోల్పోయిన తరువాత జగన్మోహన్ రెడ్డి చాలా సందర్భాల్లో పార్టీ నడిపేందుకు ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని చెప్పుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే దేశంలోనే అత్యంత ధనవంతుడైన నేతగా జగన్మోహన్ రెడ్డికి గుర్తింపు ఉంది. ఆపై ఈ భారీ స్థాయిలో విరాళాలు చూస్తుంటే మాత్రం వైసిపి ధనిక పార్టీగా ముద్ర వేసుకుంటోంది. వైసిపి హయాంలో రాజభవనాలు లాంటి పార్టీ కార్యాలయాలను ప్రతి జిల్లాలో నిర్మించారు. కూటమి అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆ కార్యాలయాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని నోటీసులు ఇచ్చింది. అయితే ఆ వివాదం సద్దుమణిగింది. వైసీపీకి విరాళాలు ఇచ్చిన పరిశ్రమల జాబితాలో పేరు మోసిన సంస్థలు కూడా ఉన్నాయి. అయితే గతంలో వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన ఆ సంస్థలు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సైతం క్రియాశీలకంగా ఉన్నాయి.

## అసలే జగన్ మీద కోపం.. గూగుల్ డేటా సెంటర్ వచ్చింది..

గూగుల్ ఏఐ డేటా సెంటర్ కు శ్రీకారం చుట్టిన నాటి నుంచి జగన్ మీడియా వ్యతిరేకంగా కథనాలను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. గూగుల్ డేటా సెంటర్ల వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని.. ప్రజలు ఇబ్బంది పడతారని.. విశాఖపట్నం సర్వనాశనం అవుతుందని తన సొంత మీడియాలో ఇష్టానుసారంగా కథనాలను ప్రసారం చేయిస్తోంది వైసిపి. దీనికి కొంతమంది మేధావులు కూడా వంత పాడుతున్నారు. ఇదే విషయాన్ని రాధాకృష్ణ ప్రముఖంగా ప్రస్తావించారు. ఏపీ అభివృద్ధికి

అడ్డుపడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంతా కూడా మారీచుల వారసులంటూ చాలా బరువైన పదాన్ని వాడారు రాధాకృష్ణ. అంతేకాదు తనపై దేశద్రోహం కేసులు పెట్టారని, తన ఏబీఎన్ ఛానల్ ప్రసారాలను అడ్డుకున్నారని.. టీవీ5ని ఇబ్బంది పెట్టారని రాధాకృష్ణ తన కొత్త పలుకు వ్యాసంలో ఏ కరువు పెట్టాడు. ఇటీవల చంద్రబాబు ప్రభుత్వం పై ఆగ్రహంతో ఉన్న రాధాకృష్ణ ఈ వ్యాసం ద్వారా ఒక్కసారిగా మారిపోయాడు. క్రితం వ్యాసంలో కూడా చంద్రబాబుకు అనుకూలంగా రాసిన రాధాకృష్ణ.. ప్రభుత్వంలో కొంతమంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. కొంతమంది ఎమ్మెల్యేలపై తన సొంత మీడియాలో వ్యతిరేక కథనాలను కూడా రాధాకృష్ణ రాశాడు. చంద్రబాబు తీసుకొచ్చిన పేదరిక నిర్మూలన పథకాన్ని కూడా రాధాకృష్ణ ఆక్షేపించాడు. అంతకుముందు కొన్ని వారాలపాటు చంద్రబాబు ప్రభుత్వంలో తప్పులను ఎండగట్టాడు. చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలను కూడా తూర్పారబద్దాడు. కానీ ఆకస్మాత్తుగా గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు తర్వాత రాధాకృష్ణ లో మార్పు వచ్చింది.

# పవన్ కళ్యాణ్ అంత పని చేయరు!

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతోంది. మరో 15 సంవత్సరాలు పాటు కూటమి నిర్విరామంగా కొనసాగుతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. తాజాగా ప్రధాని నెల్లూరు పర్యటనలో సైతం ఇదే విషయాన్ని చెప్పుకొచ్చారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా సరే వాటన్నింటినీ అధిగమించి కూటమి కొనసాగుతుందని తేల్చి చెప్పారు పవన్ కళ్యాణ్. అయితే ఎన్ని రకాల అడ్డంకులు వస్తాయో పవన్ కళ్యాణ్ కు తెలుసు. తాజాగా రాష్ట్రంలో ఒక స్లోగన్ ప్రారంభం అయింది. కూటమి ప్రభుత్వంలో కాపులు అణచివేతకు గురవుతున్నారని ఆ సామాజిక వర్గానికి చెందిన కుల సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గంపై అనుమానాలు వ్యక్తం అయ్యేలా ప్రకటనలు చేస్తున్నారు. తద్వారా పవన్ కళ్యాణ్ స్పందిస్తారని ఆశిస్తున్నారు. కానీ అటువంటి వాటికి దూరం అని పవన్ వ్యవహరిస్తున్నారు.కులం కుంపట్లు..ఏపీ అంటేనే కుల రాజకీయాలు అధికం. ఫలానా కులం.. ఫలానా పార్టీ అనేలా ఇక్కడ రాజకీయాలు ఉంటాయి. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం కాపు సామాజిక వర్గం అయితే జనసేన.. వైయస్సార్ కాంగ్రెస్ అంటే రెడ్డి సామాజిక వర్గం అన్నట్టు పరిస్థితి ఉండేది. అయితే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఏదో ఒక రెండు సామాజిక వర్గాలు కలిస్తేనే భారీ విజయం నమోదు అయ్యేది. అయితే కాపు సామాజిక వర్గానికి ఇంతవరకు రాజ్యాధికారం దక్కలేదు. ఆ సామాజిక వర్గం నేత ముఖ్యమంత్రి పదవి చేపట్టలేదు.



కానీ ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా కాపు సామాజిక వర్గం మద్దతు అవసరం. అందుకే రెడ్డి సామాజిక వర్గంతో కానీ.. కమ్మ సామాజిక వర్గంతో కానీ.. కాపు సామాజిక వర్గం తోడైతేనే విజయం సాధ్యమవుతుంది. అయితే ప్రతి ఎన్నికల్లోను తమ నిర్ణయాన్ని మార్చుకుంటూ వస్తోంది కాపు సామాజిక వర్గం. కానీ పవన్ కళ్యాణ్ రాకతో కాపు సామాజిక వర్గం ఆలోచన మారింది. మెజారిటీ వర్గం పవన్ వెంట నడిచింది.కుల సంఘాల నేతలు పిలుపు..2024 ఎన్నికల్లో టిడిపి కూటమి ఘన విజయం సాధించడం వెనుక కాపు సామాజిక వర్గం ఉంది. కమ్మ సామాజిక వర్గంతో సమన్వయంతో ముందుకు సాగింది కాపు సామాజిక వర్గం. అయితే ఇప్పుడు కాపు సామాజిక వర్గం కూటమి ప్రభుత్వంలో నష్టపోతోందన్న వాదనను ఆ కుల సంఘ నాయకులు వినిపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ స్పందించాలని కోరుతున్నారు. కానీ ఆయన స్పందించే అవకాశం లేదు. కనీసం పట్టించుకోరు కూడా. సుమారు 15 ఏళ్ల పాటు కూటమి కొనసాగాలని కోరుతున్నారు. జనసేన శ్రేణులను సైతం అదే విషయంలో ఫుల్ క్లారిటీ ఇచ్చారు. కింది స్థాయిలో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. ఇప్పుడు కూడా కాపు సంఘం నేతలు డిమాండ్లకు తలోగ్గితే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని తెలుసు. ఇది ఎంత మాత్రం శ్రేయస్కరం కాదన్న విషయంపై కూడా ఆయనకు పూర్తి అవగాహన ఉంది.

# వైసీపీ 'రచ్చ బండలో నేతలేరీ?



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత పరిస్థితి కనిపిస్తోంది. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో ఆ పార్టీ శ్రేణులు ఆందోళన చేస్తున్నాయి. కానీ ఏదో చేసాం అంతే. అన్నట్టు ముగిస్తుండడంతో పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన డైలామా కనిపిస్తోంది. ఏదో సాక్షి మీడియా కవర్ చేసేలా కార్యక్రమాలు చేసి ముగిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. జగన్ విదేశాలకు వెళుతూ వెళుతూ 40 రోజులపాటు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆదేశించారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడా ఆందోళన కార్యక్రమాలు కనిపించడం లేదు. సీనియర్ నేతలంతా సైలెంట్ మోడ్ లో ఉన్నారు. కనీసం ఆ పార్టీలో క్రియాశీలకంగా పని చేసేవారు సైతం పెద్దగా కనిపించడం లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్షన్లో రాష్ట్రవ్యాప్తంగా రచ్చబండ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కానీ ఎక్కడ నేతలు సౌండ్ చేయడం లేదు.

**కనిపించని మార్పు**

అయితే జగన్మోహన్ రెడ్డి అందుబాటులో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనల్లో పాల్గొనడం చాలా తక్కువ. అందుకే ఆయన విదేశాలకు వెళ్లిన పెద్దగా మార్పు రాలేదు. నేను లేకపోయినా ఆందోళన కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. కానీ జిల్లాకు ఏదో ఒక తంతుగా ముగిస్తున్నారు. పూర్తిగా దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. చాలామంది నేతలు కార్యక్రమాలకు ముఖం చాటేశారు. ఇప్పటినుంచి జన సమీకరణ చేయలేమని.. డబ్బులు కూడా ఖర్చు చేయలేమన్న వారు ఉన్నారు. కేవలం జిల్లా కేంద్రాలకి ఆందోళన కార్యక్రమాలు పరిమితం అవుతున్నాయి కూడా. అధినేత లేకుండా నిరసన కార్యక్రమాలు ఏంటి అని ప్రశ్నిస్తున్న వారు ఉన్నారు.

**నేతల సైలెంట్ మోడ్..**

శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు తాజా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఫుల్ సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారు. జగన్ రచ్చబండ కార్యక్రమాలకు పిలుపునిస్తే చాలా తేలిగ్గా తీసుకున్న వారు ఉన్నారు. కనీసం అటువంటి కార్యక్రమానికి పార్టీ హై కమాండ్ పిలుపు ఇచ్చింది అన్న విషయం కిందిస్థాయి క్యాడర్ కు తెలియడం లేదు. నియోజకవర్గ ఇన్చార్జిలు తెలియనివ్వడం లేదు. దీంతో పార్టీలో ఒక రకమైన అసంతృప్తి, నైరాస్యం కనిపిస్తోంది. సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రం అంతా రైట్ అన్నట్టు వ్యవహరిస్తున్నారు. కానీ పార్టీ శ్రేణులు మాత్రం అంత సంతృప్తిగా లేవు.

# ఆశల పల్లకిలో ఆ మాజీ మంత్రి!

ఎమ్మెల్యేగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా ఒక వెలుగు వెలిగారు మోపిదేవి వెంకటరమణ. బీసీ నాయకుడిగా ఆయనకు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఉంది. కానీ ఇప్పుడు టిడిపిలో ఒక అనామక నాయకుడిగా మిగిలిపోతున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. కానీ ఆయనకు ఎక్కడా ప్రాధాన్యత లేదు. దీంతో ఆయన తొందర పడ్డారా అన్న చర్చ నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి వైఖరితో విసిగిపోయిన మోపిదేవి వెంకటరమణ ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కిందట టిడిపిలో చేరిన సంగతి తెలిసిందే. అయితే టిడిపిలో చేరి ఏడాది అవుతున్నా ఆయనకు సరైన గుర్తింపు రాలేదు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్.

**బీసీ సామాజిక వర్గం..**

అగ్నికుల క్షత్రియ వర్గానికి చెందిన మోపిదేవి వెంకటరమణ రాజకీయ నేపథ్యం ఉన్న నేత. 1989, 1994లో కూచినపూడి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1999, 2004లో మాత్రం గెలిచారు. నియోజకవర్గాల పునర్విభజన తో ఏర్పడిన రేపల్లె నియోజకవర్గం నుంచి 2009లో గెలిచారు. 2014, 2019లో ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో జగన్మోహన్



రెడ్డి ఆయనకు టికెట్ ఇవ్వలేదు. కానీ అంతకంటే ముందే ఎమ్మెల్సీ ని చేసి మంత్రిగా అవకాశం ఇచ్చారు. కొద్దిరోజులకే రాజ్యసభ పదవి ఇచ్చి గౌరవించారు. కానీ 2024 ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురయ్యారు మోపిదేవి. గత ఏడాది అక్టోబర్ లో సీఎం చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. లి వైసీపీ టికెట్ ఇవ్వకపోవడంతో.. మోపిదేవి వెంకటరమణ జగన్ అక్రమాస్తుల కేసుల్లో కూడా నిందితుడిగా ఉన్నారు. జగన్ తో పాటు జైలు జీవితం గడిపారు. ఆ సాన్నిహిత్యం తోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ రెండుసార్లు వైసీపీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. మూడోసారి జగన్ చాన్స్ ఇవ్వలేదు. అందుకే మోపిదేవి రాజ్యసభ పదవికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. ఆయన ఎమ్మెల్సీ హామీతోనే టిడిపిలో చేరినట్లు తెలుస్తోంది. అయితే రేపల్లె నియోజకవర్గం లో ఆయన చేయి పెట్టే అవకాశం లేదు. ఎందుకంటే అక్కడ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తారని అప్పట్లో ప్రచారం నడిచింది. కానీ మోపిదేవి వెంకటరమణ వైపు ఎటువంటి సౌండ్ లేదు. కానీ చంద్రబాబుతో పాటు లోకేష్ తనకు న్యాయం చేస్తారని మోపిదేవి ఆశతో ఉన్నారు. మరి ఎలాంటి పదవి ప్రకటిస్తారో చూడాలి.

# కులాలు-రాజకీయ రంగు పులుముకున్న హత్య కేసు



నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోని దారకానిపాడులో జరిగిన తిరుమలశెట్టి లక్ష్మయ్యనాయుడు హత్య కేసు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా సామాజిక వర్గాల మధ్య తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ప్రధానంగా వ్యక్తిగత ఆర్థిక లావాదేవీల కారణంగా జరిగిన ఈ నేరానికి కొన్ని రాజకీయ వర్గాలు, కుల సంఘాలు కులం రాజకీయ రంగు పులమడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దారకానిపాడుకు చెందిన లక్ష్మయ్యనాయుడును అదే ప్రాంతానికి చెందిన హరిశ్చంద్ర ప్రసాద్ కారుతో ఢీకొట్టి హత్య చేశాడనేది ప్రధాన ఆరోపణ. ఆర్థిక లావాదేవీల విషయంలో ఇద్దరి మధ్య కొంతకాలంగా గొడవలు ఉన్నాయని పోలీసులు గుర్తించారు. ఈ గొడవలే హత్యకు దారితీశాయి. పోలీసులు హరిశ్చంద్ర ప్రసాద్‌తో పాటు అతని తండ్రిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. అయితే, ఈ హత్య వెనుక వ్యక్తిగత కక్షలు, ఆర్థిక వివాదాలు ఉన్నప్పటికీ, రాజకీయ లబ్ధి కోసం ఈ ఘటనకు కుల రంగు అద్దే ప్రయత్నం జరుగుతున్నట్టు స్పష్టమవుతోంది. లక్ష్మయ్యనాయుడు కాపు వర్గానికి చెందిన వ్యక్తి కావడం, నిందితుడు హరిశ్చంద్ర ప్రసాద్ కమ్మ వర్గానికి చెందిన వ్యక్తి కావడం ప్రధానాంశంగా చేసుకుని వైసీపీతో పాటు కొన్ని కాపు సంఘాలు తెరపైకి వచ్చాయి. ఇది కులపరమైన హత్య అని, దీని వెనుక టీడీపీ అధినేత చంద్రబాబు హస్తం ఉందని ఆరోపించడం మొదలుపెట్టారు. ఉప

ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కాపు వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, ఈ హత్యను ఖండించలేదని, బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని విమర్శిస్తూ ఆయనపై కూడా కేసు పెట్టాలని కొన్ని సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కాపు వర్గాల్లో ఆగ్రహాన్ని రాజేయడానికి చలో కందుకూరు వంటి కార్యక్రమాలకు కూడా పిలుపునిచ్చింది. అయితే ఈ హత్య వెనుక కులం కానీ, రాజకీయం కానీ కారణం కాదని పలు అంశాలు సూచిస్తున్నాయి. హతుడు లక్ష్మయ్యనాయుడు భార్య ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు. తమ కుటుంబానికి, నిందితుడికి మధ్య కేవలం ఆర్థిక లావాదేవీల విషయంలోనే గొడవలు ఉన్నాయని, దీనికి రాజకీయాలతో గానీ, కులాలతో గానీ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. హత్యకు గురైన లక్ష్మయ్యనాయుడు కూడా టీడీపీ కార్యకర్త అని తెలుస్తోంది. సొంత పార్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి హత్యను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హోంమంత్రి అనితతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును వ్యక్తిగత ఆర్థిక వివాదంగానే పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులు కూడా దర్యాప్తు పారదర్శకంగా జరుగుతోందని ప్రకటించారు. ఒక వ్యక్తిగత నేరానికి, ముఖ్యంగా ఆర్థిక వివాదాల నేపథ్యంలో జరిగిన హత్యకు, కులాల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టేలా రాజకీయ రంగు పులమడం రాష్ట్రంలో శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించే చర్య అని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కుల రాజకీయాలు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయని, ప్రతి చిన్న ఘటనను కులాల మధ్య ఘర్షణగా చిత్రీకరించడం వలన సామాజిక సామరస్యం దెబ్బతింటుందని వారు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు సమాజంలో అశాంతికి దారితీసి, రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయి. తక్షణమే ఇలాంటి దుష్ప్రచారాలను, రెచ్చగొట్టే ప్రకటనలను కట్టడి చేయాలని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. మొత్తం మీద కందుకూరు హత్య కేసు కేవలం ఒక నేరం మాత్రమే కాకుండా, రాష్ట్ర రాజకీయాలు ఏ విధంగా ఒక సాధారణ కేసును కూడా కులాల మధ్య విభేదాలు, రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకుంటున్నాయో చెప్పడానికి ఒక తాజా ఉదాహరణగా నిలిచింది. ఈ పరిణామాలు రాష్ట్రంలో సుహృద్భావ వాతావరణానికి చేటు తెచ్చే ప్రమాదం ఉందని స్పష్టమవుతోంది.

# ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ హామీలు అమలు



జీఎస్టీ తగ్గింపుతో ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల నుంచి 40 వేల వరకు లబ్ధి చేకూరుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన మంత్రి అచ్చెన్నాయుడి తో కలిసి పాల్గొన్నారు. రైతులతో మంత్రులు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో రైతులు పెద్దఎత్తున లబ్ధి పొందుతున్నారని చెప్పారు. వ్యవసాయ యంత్రాలు తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేశాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద మొదటి విడతగా రూ. 7 వేలు జమ చేశాం. గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన రూ. 1,640 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. అన్నదాతలకు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే నగదు చెల్లించాం. 80 శాతం రాయితీపై విత్తనాలను అందించాం. జగన్ ఐదేళ్ల పాలనలో వ్యవసాయ శాఖను పూర్తిగా మూసివేసి మోసం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలను నిర్వీర్యం చేశారు అని విమర్శించారు.

# భీమవరం డీఎస్పీపై పవన్ కల్యాణ్ సీరియస్..

## నివేదిక ఇవ్వాలని ఎస్పీకి ఆదేశం

**భీమవరం డీఎస్పీ జయసూర్యపై పవన్‌కు ఫిర్యాదులు**
పేకాట శిబిరాలు, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు పశ్చిమ గోదావరి ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన పవన్ కల్యాణ్.

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారశైలిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. డీఎస్పీపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా ఎస్పీని ఆయన ఆదేశించారు.



భీమవరం డీఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఆయన నేరుగా సివిల్ వివాదాల్లో తలదూరుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి పలు ఫిర్యాదులు అందాయి. కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తూ, క్షేత్రస్థాయిలో కూటమి నేతల పేర్లను వాడుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ ఫిర్యాదుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న పవన్ కల్యాణ్ నేరుగా పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన అంశాలను ప్రస్తావిస్తూ, డీఎస్పీ జయసూర్య పనితీరుపై నివేదిక పంపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ స్థాయి అధికారి అసాంఘిక కార్యకలాపాలకు అండగా నిలవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు సివిల్ వివాదాల జోలికి వెళ్లకుండా చూడాలని, ఇలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ప్రజలందరినీ సమానంగా చూస్తూ శాంతిభద్రతలను కాపాడాలని దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా, భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణల విషయాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, డీజీపీ దృష్టికి కూడా తీసుకెళ్లాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

# అందుకే జగన్ ఓర్వలేకపోతున్నారు: మాధవ్



విశాఖ నగరం అభివృద్ధి చెందుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నారు. మంగళవారం విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌పై విశ్లేషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ద్వారా విశాఖలో అభివృద్ధికి మొదటి అడుగు పడింది. విశాఖలో గూగుల్ భారీ పెట్టుబడి పెడుతోంది. సెమీ కండక్టర్ పరిశ్రమలకు ఏపీ హబ్‌గా మారబోతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారు' అని అన్నారు.

# జిల్లా బీ.సీ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సత్యగిరి




రాజమహేంద్రవరం రూరల్ :- ధవలేశ్వరంలోని స్థానిక ఇండస్ట్రియల్ కాలనీకి చెందిన డాక్టర్ చొల్లంగి. సత్యగిరిని జిల్లా బీసీ విభాగ ప్రధాన కార్యదర్శిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణుల్లో మరో కీలక నియామకం జరిగింది. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు చొల్లంగి. సత్యగిరి ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ నియామకంపై పార్టీ నేతలు, కార్యకర్తలు సత్యగిరికి అభినందనలు తెలుపుతూ, పార్టీ బలపర్చడంలో ఆయన పాత్ర కీలకమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చొల్లంగి సత్యగిరి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పార్టీకి శక్తివంచన లేకుండా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అదే విధంగా ఈ పదవి రావడానికి కృషి చేసిన జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ కు అదేవిధంగా రాజమహేంద్రవరం రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నగర పాలక సంస్థకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి



రాజమహేంద్రవరం :-రాజమహేంద్రవరం నగర పాలక సంస్థకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో నిరవధిక నిరాహార దీక్షకు దిగుతానని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.కె.విశ్వేశర రెడ్డి డిమాండ్ చేశారు.సోమావారం స్థానిక గోకవరం బస్టాండు సమీపంలోని రాజమహేంద్రి విద్యా సంస్థల ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర పాలక సంస్థకు ఎన్నికలు నిర్వహించకుండా, కొంత మంది నాయకులు అడ్డు పడుతున్నారని అన్నారు. పాలక వర్గం ఉంటే నగర అభివృద్ధి జరుగుతుందని,రాభోయే పుష్కరాలను కూడా విజయవంతంగా నిర్వహించవచ్చునన్నారు. ప్రజా స్వామ్యంలో అధికార, ప్రతి పక్షం ఉండాలని అప్పుడే సమస్యలపై చర్చ జరిగి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నిల ముందుగాని, ఆ ఎన్నికలతో పాటుగాని కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.నగరానికి చుట్టుపక్కల ఉన్నా గ్రామాల విలీనాని వ్యతిరేకిస్తూ రాజోలు,హుక్కుంపేట వాసులు కోర్టుకు వెళ్ళారని, ఆ కేసును సాకుగా చూపించి ఎన్నికలు ఆపడం సరైన నిర్ణయం కాదన్నారు.ఆ రెండు గ్రామాలను మినహాయించి నగర పాలక సంస్థకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని విశ్వేశర రెడ్డి డిమాండ్ చేశారు.

# చరమాంకంలో కోహ్లీ చెత్త రికార్డ్ క్రికెట్ చరిత్రలో తొలిసారి





అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో ఆరంభమైన రెండో వన్డేలో కూడా భారత్.. తడబడుతోంది. ఆరంభంలోనే వికెట్లను కోల్పోయింది. ఆస్ట్రేలియా పేస్ బౌలర్ల బౌలింగ్ కు దాసోహం అంటోంది. వారి పదునైన బంతులకు బ్యాటర్ల వద్ద సమాధానం ఉండట్లేదు. ఇప్పటికే తొలి వన్డేను కోల్పోయింది టీమిండియా. ఇందులో కూడా పోరాడాల్సి వస్తోంది. ఆధిపత్యాన్ని ప్రదర్శించలేకపోతోంది. కుదురుకోవడానిక్కూడా వీలు చిక్కట్లేదు. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా ఫీల్డింగ్ ఎంచుకుంది. ఆ నిర్ణయం సరైనదేనని ప్రారంభంలోనే తేలిపోయింది. ఏడో ఓవర్ తొలి బంతికి కేప్టెన్ ఓపెనర్ శుభ్ మన్ గిల్ అవుట్ అయ్యాడు. జేవియర్ బాట్లర్ వేసిన ఓవర్ అది. తొలి బంతిని మిడాఫ్ దిశగా షాట్ ఆడటానికి ప్రయత్నించాడు గిల్. బ్యాట్ ఎడ్జ్ తీసుకుని గాల్లోకి లేచిన ఆ డెలివరీని మిడాఫ్ లో కాచుక్కూర్చున్న మార్ష్ అందుకున్నాడు. దీంతో 17 బంతులకు తొలి వికెట్ కోల్పోయింది భారత్. ఆ తర్వాత వచ్చిన విరాట్ కోహ్లీ కూడా ఎంతో సేపు క్రీజ్ లో నిల్చోలేకపోయాడు. నాలుగే నాలుగు బంతులు ఆడిన కోహ్లీ.. డకౌట్ అయ్యాడు. అదే ఓవర్ అయిదో బంతికి ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అంపైర్ అవుట్ ఇచ్చిన వెంటనే క్రీజ్ ను వదల్లేదు కోహ్లీ. నాన్ స్ట్రైకింగ్ ఎండ్ లో ఉన్న రోహిత్ శర్మతో కొద్దిసేపు మాట్లాడాడు. ఆ తర్వాతే క్రీజ్ వదిలి వెళ్ళాడు. ఆఫ్ స్టంప్స్ పై జేవియర్ వేసిన డెలివరీ అనూహ్యంగా బౌన్స్ అయింది. స్కిడ్ అయ్యి నేరుగా వికెట్లపైకి దూసుకొచ్చింది. దీన్ని అడ్డుకోవడంలో విఫలం అయ్యాడు కోహ్లీ. నేరుగా ఆ డెలివరీ అతని ఫ్రంట్ ప్యాడ్‌ను తాకింది. ఆ వెంటనే జేవియర్ అప్పీల్ చేయడం, అంపైర్ అవుట్ ఇవ్వడం క్షణాల్లో జరిగింది. వరుసగా రెండో వన్డేలో డకౌట్ అయ్యాడు కోహ్లీ. ఇది అతని కేరీర్ లోనే తొలిసారి. ఇలా వరుసగా రెండు వన్డేల్లో ఇప్పటివరకు ఎప్పుడూ బ్యాక్ అండ్ బ్యాక్ డకౌట్ కాలేదతను.

# ఆసియా కప్ ట్రోఫీ పై మరో ట్విస్ట్- నక్వీ తాజా కండిషన్స్..!

ఆసియాకప్ ను గెల్చుకున్న భారత్ కు ట్రోఫీ ఇప్పట్లో అందేలా కనిపించడం లేదు. తాము గెల్చుకున్న ఆసియా కప్ ట్రోఫీని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఛీఫ్ అయిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛీఫ్ మొహసిన్ నక్వీ చేతుల మీదుగా తీసుకునేందుకు టీమిండియా గత నెలలో నిరాకరించింది. దీంతో ఆ ట్రోఫీని అలాగే పట్టుకుని పోయి యూఏఈ క్రికెట్ బోర్డు వద్ద ఉంచిన నక్వీకి.. తాజాగా బీసీసీఐ ఫైనల్ వార్నింగ్ ఇచ్చింది. ట్రోఫీ ఇవ్వకపోతే ఐసీసీ వద్దే తేల్చుకుంటామని ప్రకటించింది. దీనిపై ఆయన స్పందించాడు. ఆసియా క్రికెట్ కప్ ట్రోఫీ తమకు అప్పగించాలంటూ బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తాజాగా పంపిన ఈ మెయిల్ కు ఏసీసీ ఛీఫ్ మొహసిన్ నక్వీ స్పందిస్తూ మరో మెయిల్ పంపాడు. అయితే ఇందులో ఆయన భారత్ కు ఆసియా కప్ అప్పగించేందుకు మరిన్ని షరతులు పెట్టాడు. బీసీసీఐ ఆఫీస్ బేరర్ తో పాటు ఫైనల్ మ్యాచ్ లో ఆడిన ఓ టీమ్ సభ్యుడు వచ్చి తీసుకోవాలని, దానికి కూడా ఓ కార్యక్రమం ఏర్పాటు చేయాలని షరతులు పెట్టాడు. దీనిపై బీసీసీఐ మండిపడుతోంది. ఆసియా కప్ ట్రోఫీ కావాలంటే అందుకు ఓ బహుమతి ప్రదానం కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఇందులో ట్రోఫీతో పాటు భారత క్రికెటర్లు గెల్చుకున్న మెడల్స్ ఇచ్చేందుకు అభ్యంతరం లేదని నక్వీ తేల్చిచెప్పేశాడు. ఈ కార్యక్రమానికి బీసీసీఐ అధికారులతో పాటు అందుబాటులో ఉన్న టీమిండియా క్రికెటర్లు కూడా రావాలని సూచించాడు. ఎలాగో ఈ కార్యక్రమాన్ని అభిమానులు కూడా స్వాగతిస్తారని, క్రికెట్ సంప్రదాయాల్ని, గౌరవాన్ని నిలబెట్టినట్లు అవుతుందని నక్వీ సలహాలు ఇచ్చాడు. నక్వీ స్పందనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీసీసీఐ.. త్వరలో జరిగే ఐసీసీ సమావేశంలోనే దీనిపై తేల్చుకుంటామని చెబుతోంది. ఆసియా కప్ ట్రోఫీ గెల్చుకుని నెల రోజులు కావస్తున్నా ఇంకా తమకు అప్పగించకుండా దాన్ని వచ్చి తీసుకోవాలని నక్వీ షరతులు పెడుతుండటం భారత క్రికెట్ అభిమానుల్ని కూడా తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. నక్వీ పదవి నుంచి తప్పుకునే వరకూ ఆసియా కప్ ను బీసీసీఐ తీసుకోవద్దని అభిమానులు కోరుతున్నారు.

# మీరు నీళ్లు నిలబడి తాగుతున్నారా.. అయితే ఈ విషయం తెలుసుకోవాల్సిందే







ఎలాపడితే అలా తాగితే అది ఆరోగ్యానికి మంచిదికాదంటున్నారు నిపుణులు. నీరు తాగేటప్పుడు పాటించాల్సిన పద్ధతిపై చాలా కాలంగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా నిలబడి నీళ్లు తాగకూడదు అని చెబుతుంటారు. నిలబడి నీరు తాగడం వల్ల మోకాళ్లపై ప్రత్యక్ష ప్రభావం ఉంటుందని భావిస్తారు. దీని వెనుక ఉన్న నిజం ఏమిటో, నిలబడి నీరు తాగడం వల్ల నిజంగా ఏ నష్టాలు కలుగుతాయో తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నిలబడి నీరు తాగడం వల్ల మోకాళ్లు దెబ్బతింటాయి, ఇతర కీళ్లపై ప్రభావం చూపుతుందనే ఆలోచన ఒక అపోహ మాత్రమే. నిలబడి తాగేటప్పుడు నీరు అన్నవాహిక ద్వారా నేరుగా కడుపులోకి వేగంగా వెళుతుంది. దీనికి మోకాళ్లకు ప్రత్యక్ష సంబంధం లేదు. నిలబడి నీరు తాగడం వల్ల మోకాళ్లకు నేరుగా హాని కలగకపోయినా.. ఇది జీర్ణవ్యవస్థ, మూత్రపిండాలపై ఖచ్చితంగా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయుర్వేదం, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిలబడి నీరు త్రాగితే, నీరు అన్నవాహిక ద్వారా వేగంగా కడుపులోకి వెళుతుంది. ఈ వేగం జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. దీనివల్ల అజీర్ణం లేదా గ్యాస్ సమస్యలు రావొచ్చు. అంతేకాదు, నిలబడి తాగినప్పుడు అది సిరలపై ఒత్తిడి తెస్తుంది. కాలక్రమేణా కీళ్లలో ద్రవం పేరుకుపోవడం లేదా ద్రవ సమతుల్యత దెబ్బతినడం వల్ల భవిష్యత్తులో కీళ్ల నొప్పులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. నిలబడి నీరు త్రాగితే అది ఫిల్టర్ కాకుండా వేగంగా కడుపులోకి వెళ్లిపోతుంది. దీనివల్ల నీటిలోని మలినాలు మూత్రాశయంలో పేరుకుపోతాయి. ఇది మూత్రపిండాల పనితీరును దెబ్బతీసి మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది. నిలబడి నీరు త్రాగినప్పుడు, అవసరమైన పోషకాలు, విటమిన్లు కాలేయం, జీర్ణవ్యవస్థ ద్వారా సరిగ్గా గ్రహించుకోవు. నిలబడి నీరు త్రాగడం వల్ల శరీరంలోని ద్రవ సమతుల్యత దెబ్బతింటుందని, నరాలలో ఉద్రిక్తత ఏర్పడుతుందని కూడా చెబుతారు. ఆయుర్వేదం ప్రకారం.. నీటిని ఎల్లప్పుడూ కూర్చుని, హాయిగా చిన్నగా సిప్ చేస్తూ కొద్ది కొద్దిగా తాగాలి. తొందరపడి నిలబడి లేదా నడుస్తున్నప్పుడు నీరు త్రాగకూడదు. రోజుకు కనీసం 2 నుండి 3 లీటర్ల నీరు తాగడం మంచిది.

## రాత్రంతా నానబెట్టి తింటే ఆ సమస్యలు రమ్మన్నా రావండోయ్..




ఐరన్ లోపంతో బాధపడేవారు అంజీర్ పండ్లను తినాలి.. ఎందుకంటే అవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అంజీర్ పండ్లను తినడం ద్వారా, మీరు అనేక వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చుంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అంజీర్ లోని పోషకాలు, ఖనిజాలు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి.అత్తిపండ్లు (అంజీర్)లో అనేకపోషకాలు దాగున్నాయి.. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఇనుము, రాగి అనేవి అంజీర్‌లో లభించే కొన్ని స్థూల.. సూక్ష్మపోషకాలు. ఇది శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుందని డైటీషియన్లు చెబుతున్నారు.ఉదయం ఖాళీ కడుపుతో రాత్రిపూట నీటిలో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల బరువు తగ్గుతారు. అంజీర్ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి.. కాబట్టి అవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.ఐరన్ (ఇనుము) లోపంతో బాధపడేవారు అంజీర్ పండ్లను తినాలి.. ఎందుకంటే అవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అంజీర్ పండ్లను తినడం ద్వారా, మీరు అనేక వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు.అంజీర్ పండ్లు తినడం వల్ల మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. కాబట్టి మీరు రెగ్యులర్‌గా అంజీర్ పండ్లు తినవచ్చు.. తద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.అత్తి పండ్లలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ కూడా కంట్రోల్ ఉంటుంది..అంజీర్ పండ్లు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. అధిక ఫైబర్ ఉండటం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.

# మారిన లెక్కలు.. ఇండియాలో నెం. 1 హీరో ఇతనే..!

చిత్రాల్లో సిత్రాలు





సాధారణంగా ఏ అభిమానికైనా తమ హీరో అంటే పిచ్చి, ప్రేమ, అభిమానం ఉంటుంది. మా హీరో గొప్ప అంటే మా హీరో గొప్ప అంటూ చొక్కాలు చింపుకుంటారు. స్టార్ హీరో సినిమా బ్లాక్ బస్టర్ అయితే తమ హీరోనే తోపు అంటూ సామాజిక మాధ్యమాల్లో నానా హంగామా చేస్తుంటారు. ఈ స్టార్ వార్స్ నెట్టింట ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. అయితే ఇటీవల ఓర్మాక్స్ అనే సంస్థ టాప్ 10 ఇండియన్ హీరోస్ పేరుతో ఓ లిస్టును విడుదల చేసింది. అయితే ఈ లిస్టులో బాలీవుడ్ ఖాన్ లను చిత్తు చేసి తెలుగు హీరో టాప్ ప్లేస్ లోకి వచ్చాడు. అతను ఎవరో కాదు.. మన పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కావడం విశేషం. గతంలోనూ ప్రభాస్ ఈ లిస్టులో టాప్ ప్లేస్ లోకి వచ్చాడు. ఇప్పుడు కూడా ఇండియాలో నెం. 1 హీరోగా ప్రభాస్ ఉండటం గమనార్హం. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ బాహుబలి సిరీస్ తర్వాత పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. ఆయన సినిమాలు రిజల్ట్ తో సంబంధం లేకుండా వందల కోట్లు కలెక్ట్ చేస్తున్నాయి. గతేడాది ప్రభాస్ కల్కి మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అంతకుముందు సలార్ సైతం సూపర్ హిట్ అయింది. ఇక ప్రభాస్ లేటెస్ట్ మూవీ రాజాసాబ్ వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 9 న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ఇటీవల రిలీజ్ చేసిన ట్రైలర్ కు భారీ రెస్పాన్స్ వచ్చింది. చూస్తుంటే డార్లింగ్.. మరోసారి బాక్సాఫీస్ ను షేక్ చేసేలా కనిపిస్తున్నాడు. ఇక ప్రభాస్ ను పాన్ ఇండియా స్టార్ ను చేసిన బాహుబలి మూవీ రెండు పార్ట్ లు కలిపి ఒకే పార్టుగా రానుంది. బాహుబలి ది ఎపిక్ పేరుతో ఈ మూవీ థియేటర్లలోకి అక్టోబర్ 31 న విడుదల కానుంది. ఇక ఓర్మాక్స్ ప్రతి నెలా రిలీజ్ చేసిన ఈ లిస్టులో ఎప్పటిలాగే ప్రభాస్ తొలి స్థానంలో కొనసాగుతుండగా.. రెండో స్థానంలో తమిళ హీరో విజయ్ ఉన్నాడు. ఆయన ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్నాడు. విజయ్ చివరి మూవీ జన నాయగన్ వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుంది. ఆ మూవీ తర్వాత విజయ్ తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో పోటీకి సిద్ధం కానున్నారు. ఇక మూడో స్థానంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నిలిచాడు. ఇటీవల పుష్ప-2 తో ఇండస్ట్రీ హిట్ కొట్టిన బన్నీ.. ఈ లిస్టులో మూడో స్థానానికి ఎగబాకాడు. అలాగే బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్ నాలుగో స్థానంతో సరిపెట్టుకోగా.. ఐదో స్థానంలో అజిత్ ఉన్నాడు. ఇక టాప్ 10 లో ఆరుగురు తెలుగు హీరోలు ఉ ండటం విశేషంగా చెప్పొచ్చు. గతంలో ఐదో స్థానంలో ఉన్న జూనియర్ ఎన్టీఆర్.. ఇప్పుడు ఏడో స్థానానికి పడిపోయాడు. ఇక మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 8 వ స్థానం.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఓజీ విజయంతో 9 వ స్థానంలోకి వచ్చాడు. ఇక బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ 10 వ స్థానంలో ఉన్నాడు. ఈ లెక్కన టాప్ 10 లో ఆరుగురు తెలుగు హీరోలు ఉండటం విశేషం.